ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 21-07- 2026 సంపుటి: 17, సంచిక: 108, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



క్యూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు

# శ్రీకారం

## ఇళ్లకు నేటి నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు

తొలివిడతలో 16 నియోజకవర్గాల్లో 8వేల ఇళ్లు

త్వరలో మరో 8 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్ల మంజూరులో రిజర్వేషన్

ఒక్కో ఇంటికి మొత్తం రూ.11 లక్షలు

రూ.5లక్షలు ప్రభుత్వ సబ్సిడీ.. లబ్ధిదారు వాటా రూ.6 లక్షలు

పదేళ్ల వరకు అమ్ముకునే అవకాశం ఉండదు

రెవెన్యూ, హౌసింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 20 (ప్రజాకలం) :
హైదరాబాద్ ప్రాంతంలోని క్యూర్ పరిధిలో తొలి విడతగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిం చింది. 16 అసెంబ్లీ నియోజ వర్గాల్లో ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నామని, త్వరలో మరో 8 నియోజకవర్గాలలో కూడా ఈ పథకం అమలు చేస్తామని రెవెన్యూ, హౌసింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఇందిరమ్మ ఇంటి కోసం ఈనెల 21 (మంగళవారం) నుంచి మీసేవ, వాట్సాప్ (నెంబర్ 809695 8096), వెబ్‌సైట్ ద్వారా ఆగస్టు 10 వరకు దరఖాస్తు చేసుకో వాలని మంత్రి తెలిపారు. సోమవారం సచివాలయంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులతో కలిసి క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్, మీసేవ, వాట్సాప్ దరఖాస్తులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేదల నివాస ప్రాంతాల్లోనే 525 చదరపు అడుగుల వైశాల్యం తో సుమారు రూ.40 నుంచి రూ.60 లక్షల విలువ కలిగిన స్థలాలను ఆడపడుచుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని తెలిపారు. ఒక బెడ్ రూమ్, హాల్, కిచెన్ ఉంటాయన్నారు. దీనిని పదేళ్ల వరకు అమ్ముకునే అవకాశం ఉండదని, అయి తే బ్యాంకులో రుణం కోసం తనఖా పెట్టుకోవచ్చు నని తెలిపారు. ఇళ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఇంటి కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు రూ.10 వేల ఫీజు చెల్లించాల్సి ఉంటుంద ని, ఒకవేళ ఇల్లు మంజూరు కాకపోతే రూ.10 వేల తిరిగి చెల్లిస్తామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.11 లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షలను ఉచితంగా ఇస్తుందని, మిగిలిన రూ.6 లక్షలు నాలుగు వాయిదాల్లో తిరిగి తీసుకుంటామని,

తరువాయి 2వ పేజీలో...

# తొలిరోజే గందరగోళం

## ఆరంభం నుంచే విపక్షాల ఆందోళన

సీజేపీ ర్యాలీ, లాఠీ-ఛార్జ్‌పై చర్చ జరగాలని పట్టు

నీట్ లీకేజీ, రామ్‌మందిర్ నిధుల దుర్వినియోగంపైనా చర్చకు డిమాండ్

లోక్‌సభ నాలుగు సార్లు, పెద్దలసభ ఆరుసార్లు వాయిదా



న్యూఢిల్లీ, జూలై 20: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం ఏర్పడింది. లోక్‌సభ ప్రారం భం కాగానే స్పీకర్ ఓంబిర్లా సభ ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించారు. సభ్యులు అర్థవంతమైన చర్చ లేవనెత్తాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రయోజనాలే ధ్యే యంగా సభ్యులు ప్రసంగించాలని విజ్ఞప్తి చేశారు. విపక్ష సభ్యులు కలుగజేసుకుని, ప్రశ్నపత్రాల లీకేజీ, పార్లమెంట్ వద్ద విద్యార్థుల నిరసన, అయోధ్య రామాలయం నిధుల దుర్వినియోగంపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీలు హిబీ ఈడెన్, మనీష్ తివారీ వాయిదా తీర్మానాలిచ్చారు. నీట్ అవకతవకలు, ఫిరాయింపుల నిరోధక చట్టంపై చర్చించాలని పట్టుబట్టారు. సభలో రసాభాసగా మారడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ప్రారంభమైనా సభ సజావుగా సాగలేదు. ఒకదశలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. సభను సజావుగా సాగనివ్వాలని విపక్షాలను కోరారు. అయినప్పటికీ విపక్షాలు తగ్గలేదు. తాము కోరిన అంశాలపై చర్చ పెట్టాల్సిందేనని డిమాండ్ చేశాయి. స్పీకర్ మళ్లీ మధ్యాహ్నం ఒంటిగంటకు, ఆ తర్వాత 2:30 గంటలకు, చివరకు 3 గంటలకు వరుసగా సభను వాయిదా వేయాల్సి వచ్చింది. మొత్తంగా లోక్‌సభ నాలుగు సార్లు వాయిదా పడి చివరకు ఆ రోజు సెషన్ ముగిసింది.

**రాజ్యసభలోనూ అదే తీరు**

లోక్‌సభలో గందరగోళం ఏర్పడినట్లే రాజ్యసభలోనూ అదే పరిస్థితి నెలకొంది. చైర్మ న్ సీపీ రాధాకృష్ణన్, డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సభను నిర్వహించడానికి చేసిన ప్రయ త్నాలేవీ ఫలించలేదు. నీట్ అవకతవకలు, అయోధ్య రామమందిర

తరువాయి 2వ పేజీలో...

వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే

# రైతుల ఆదాయం పెరుగుతుంది

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం
- విలువ ఆధారిత వ్యవసాయంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి
- కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు 10 లక్షల ఎకరాలకు విస్తరణే లక్ష్యం



ఖమ్మం, జూలై -20(ప్రజా కలం న్యూస్ )
వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




పంట మార్పిడికి రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి
- మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ

6

# నడ్డాతో సీజేపీ భేటీ

## కేంద్రం ముందుంచిన మూడు కీలక డిమాండ్లు

ధర్మేంద్ర ప్రధాన్ తొలగింపు, సోనమ్ వాంగ్‌చుక్ విడుదల కోరిన ప్రతినిధులు

నీట్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలన్న విజ్ఞప్తి

డిమాండ్లపై చర్చిస్తామని జేపీ నడ్డా హామీ

న్యూఢిల్లీ, జులై 20 :నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న వేళ, ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసన కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. నిరసనల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సీజేపీ ప్రతినిధి బృందంతో సమావేశమై వారి వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగామూడు ప్రధానడిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకువచ్చిన సీజేపీ, అవి నెరవేరే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది. సమావేశంలో సీజేపీ తరఫున అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ పాల్గొన్నారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని మొదటి డిమాండ్‌గా వారు పేర్కొన్నారు.లడఖ్‌కు రాజ్యాంగ హోదా సహా పలు అంశాలపై నిరాహార దీక్ష అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను

తరువాయి 2వ పేజీలో...

సమష్టిగా నిలబడదాం, రైతులు,

# ప్రజలను కాపాడుకుందాం

## ఎల్ నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో పని చేయాలి

ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలి

రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలి -కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి

ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ

మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి జులై 20:
ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణకు నాంది కావాలని, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రభుత్వ యంత్రాంగం మిషన్ మోడ్‌లో పనిచేయాలని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజల ప్రయోజనాల పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తులను ముందుగానే అంచనా వేసి, వాటి ప్రభావాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే




సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు సమష్టి బాధ్యతతో పనిచేసి తెలంగాణకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం ఒకే లక్ష్యంతో పనిచేయాలని సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ప్రజాప్రతినిధుల సూచనలను గౌరవిస్తూ, క్షేత్రస్థాయిలో రైతులకు ధైర్యం, భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావాన్ని

తరువాయి 2వ పేజీలో...

# జీహెచ్ఎంసీకి బ్రేక్

## వార్డుల సరిహద్దుల పునర్నిర్ధారణ వరకు ఎన్నికల నోటిఫికేషన్‌కు నిలుపుదల

డీలిమిటేషన్ ప్రక్రియ చట్టవిరుద్ధమంటూ హైకోర్టులో పిటిషన్

జనాభా ప్రాతిపదికన వార్డుల విభజన జరగలేదన్న పిటిషనర్లు

జీవో 570, మున్సిపాలిటీస్ యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలు

తదుపరి విచారణ వరకు నోటిఫికేషన్ జారీ చేయొద్దని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జూలై 20 (ప్రజాకలం) :
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల ప్రక్రియకు తెలంగాణ హైకోర్టు తాత్కాలికంగా బ్రేక్ వేసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వార్డుల పునర్విభజన ప్రక్రియపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం, వార్డుల సరిహద్దులను చట్టబద్ధం గా తిరిగి నిర్ధారించే వరకు జీహెచ్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని




ఆదేశించింది. తదుపరి విచారణ పూర్తయ్యే వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. పిటిష నర్ల తరఫున న్యాయవాదులు కోర్టుకు వివరిం చిన ప్రకారం, జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటే షన్ ప్రక్రియను ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిందని తెలిపారు. 1996లో జారీ చేసిన జీవో నంబర్-570లోని రూల్-5 ప్రకారం వార్డుల పునర్విభజన

తరువాయి 2వ పేజీలో...

# క్యూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...

ఆ మొత్తంలో ముందుగా చెల్లించిన రూ.10 వేలు మినహా యిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. లబ్ధిదారుని కుటుంబ వార్షిక ఆదాయం రూ.6లక్షల వరకు ఉండాలని, దరఖాస్తు దారుని పేరిట క్యూర్ పరిధిలో స్థలం గానీ, సొంత ఇల్లు కానీ ఉండకూడదన్నారు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారని, అర్హతను బట్టి కేటాయింపు జరుగుతుందన్నారు. 360 డిగ్రీల పరిధిలో ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారుల వడపోత జరుగుతుందని, అప్పటికీ ఎక్కువ దరఖాస్తులు వస్తే అందరి ముందూ బహిరంగంగా లాటరీ తీసి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఏ నియోజకవర్గ ప్రజలు ఆ నియోజకవర్గంలోనే దరఖా స్తు చేసుకోవా లన్నారు. రాజకీయాలకు అతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి స్థలాలను ఎంపిక చేయడం జరిగిందని మంత్రి చెప్పారు.

**గుడెసెలు లేని రాష్ట్రమే లక్ష్యం**
**: మంత్రి శ్రీధర్‌బాబు**

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఒక చారిత్రాత్మక కార్యక్రమని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు. క్యూర్ రీజియన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల(ఎల్‌ఐజీ హౌసింగ్ టవర్ల)కు శ్రీకారం చుట్టామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ -2047 విజన్‌లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ వరకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామ ని చెప్పారు. ఆ లక్ష్య సాధనకు తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ గా విభజించామని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. క్యూర్ విజన్‌కు హైదరాబాద్ కేంద్ర బిందువని, గ్లోబల్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడమే క్యూర్ విజయమన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరంలో ఇళ్ల నిర్మాణానికి స్థలాల కొరత ఉందని, ఆ కొరతను అధిగమించి.. పేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చేందుకు రూ.వందల కోట్ల విలువైన స్థలాల్లో ఈ ఎల్‌ఐజీ హౌసింగ్ టవర్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికుల్లో అర్హులైన వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నిలబెట్టుకుంటు న్నామన్నారు. మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ హైదరాబాద్ పరిధిలో పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్, ప్రకాష్‌గౌడ్, శ్రీగణేష్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహినుద్దీన్ ,జుల్ఫికర్ అలీ, జాఫర్ హుస్సేన్, ముబీన్, హౌసింగ్ శాఖ ఎండీ వీపీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల, కమీషనర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ

పేదవాడి సొంతింటి కల నెరవేరేవరకు ఇందిరమ్మ ఇళ్ల యజ్ఞం కొనసాగుతుందని, చివరి లబ్ధిదారునికి ఇల్లు అందేవరకు నిరంతర ప్రక్రియగా ఉంటుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో తొలి విడతగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా రెండవ విడతలో 2.50 లక్షల ఇళ్లు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకున్నా మని తెలిపారు. గత పాలకులు హైదరాబాద్‌కు 30- నుంచి 35 కిలోమీటర్ల దూరంగా ఇళ్లను నిర్మించడం వల్ల కేవలం 8-9 వేల మంది మాత్రమే నివాసాల్లో దిగారని పేర్కొన్నారు. మిగిలిన వారు మంజూరు పత్రాలు తీసుకున్నారే తప్ప దిగలేదన్న విషయం తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. ఈ పరిస్థితుల్లో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. తొలివిడతలో 16 నియోజకవర్గాల్లో 8వేల ఇళ్లు, త్వరలో మరో 8 నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తిస్తామన్నారు.

**వచ్చే బోనాల పండుగా ఇందిరమ్మ ఇళ్లలోనే..**

హైదరాబాద్ లోప్రస్తుతం జరుగుతున్న బోనాల జాతర శుభ సందర్భంలో క్యూర్ పరిధిలో పేదల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వచ్చే ఏడాది క్యూర్ పరిధిలో కొత్త ఇందిరమ్మ ఇళ్ల నుంచే వచ్చే ఏడాది బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలు శరవేగంగగా పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా పేదవాని సంక్షేమం విషయంలో ఏమాత్రం రాజీ పడడం లేదని, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని బట్టి ప్రతిసోమవారం చెల్లింపులు జరుపుతున్నామన్నారు. ఇళ్ల విషయంలో త్వరలో మధ్యతరగతి ప్రజానీకానికి కూడా శుభావార్త అందిస్తామన్నారు.

## తొలిరోజే గందరగోళం

మొదటి పేజీ తరువాయి...

నిధుల దుర్వి ని యోగం, ఫిరాయింపుల నిరోధక చట్టంపై చర్చించాలని విపక్ష సభ్యులు పట్టుబట్టారు. ఈ క్రమంలో వెల్‌లోకి దూసుకువెళ్లారు. కాంగ్రెస్ ఎంపీ సయ్యద్ నసీర్‌హుస్సేన్ వాయిదా నోటీసు ఇచ్చారు. రామాలయ నిధుల దుర్వినియోగంపై చర్చ జరగాలని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రతిపాదించారు. నిధుల మళ్లింపుపై స్వతంత్ర విచారణ జరిపించి, పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌ను ఎత్తుకుని ఇతర విపక్ష సభ్యులు కూడా ఖర్గేను సమర్థించారు. ఈ క్రమంలో సభలో గందరగోళం ఏర్పడింది. ఇలా సభ మొత్తం ఆరు సార్లు వాయిదా పడింది. చివరకు చైర్మన్ మధ్యాహ్నం 2:35 గంటలకే సభను మరుసటి రోజుకు వాయిదా వేశారు.

**నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడట్లేదు: ప్రధాని మోదీ**

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. వర్షాకాల సమావేశాలు సజావుగా, ఫలప్రదంగా సాగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, స్కైరూట్ ఆర్బిటాల్ రాకెట్ ప్రయోగం విజయవంతంపై ప్రధాని మాట్లాడారు. ప్రయోగంలో భాగస్వాములైన వారంతా 28 ఏళ్ల వయస్సులోపు వారేనని, తాను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చే శారు. భారత్ ఆర్థిక వ్యవస్థ 7.7 శాతం వృద్ధితో దూసుకుపోతున్నదని హర్షం వ్యక్తం చేశారు. స్టార్టప్స్ రంగంలోనూ దేశం ముందుందని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి సారి హైడ్రోజన్ రైలు సేవలను సైతం ప్రారంభించామని గుర్తుచేశా రు. గడిచిన నెల రోజుల్లో భారత్ అపూర్వమైన విజయాలు సాధించిందని కొని యాడారు.

## నడ్డాతో సీజేపీ భేటీ

మొదటి పేజీ తరువాయి...

వెంటనే విడుదల చేయాలని రెండో డిమాండ్‌గా కోరారు. అలాగే పరీక్షల ఒత్తిడితో ప్రాణాలు కోల్పోయిన నీట్ అభ్యర్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున ఆర్థిక సాయం ప్రకటించాలని మూడో డిమాండ్‌గా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అనంతరం జేపీ నడ్డా మాట్లాడుతూ, సీజేపీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను పార్టీ నాయకత్వంతో పాటు సంబంధిత శాఖలతో చర్చించి పరిశీలిస్తామని తెలిపారు. సమస్యలను శాంతియుత చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, నిరసనకారులు తమ ఆందోళనను విరమించి సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు సహకరించాలని ఆయన కోరారు. అయితే తమ డిమాండ్లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదని సీజేపీ నాయకులు పేర్కొన్నారు. అందువల్ల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే దేశవ్యాప్తంగా నిరసనలను విస్తరిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా జంతర్ మంతర్ వద్ద ప్రారంభమైన సీజేపీ నిరసన ర్యాలీ పార్లమెంట్ వైపు కదలడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముందస్తు అనుమతి లేదని పేర్కొంటూ పోలీసులు నిరసనకారులను బారికేడ్ల వద్ద అడ్డుకున్నారు. కొందరు నిరసనకారులు బారికేడ్లు దాటేందుకు ప్రయత్నించడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కొంతమంది నిరసనకారులు, భద్రతా సిబ్బంది స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీలోని కీలక ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. కొన్ని మెట్రో స్టేషన్లను తాత్కాలికంగా మూసివేయడంతో పాటు పార్లమెంట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు చేపట్టారు.

## జీహెచ్‌ఎంసీకి బ్రేక్

మొదటి పేజీ తరువాయి...

తప్పనిసరిగా తాజా జనాభా లెక్కల ఆధారంగా జరగాల్సి ఉండగా, ఆ నిబంధనను ప్రభుత్వం పాటించలేదని వాదించారు. దీంతో సమాన జనాభా ప్రాతిపదికన వార్డుల ఏర్పాటు జరగలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్-2019లోని సెక్షన్-6లో పేర్కొన్న డీలిమిటేషన్ విధానాన్ని కూడా ప్రభుత్వం ఉల్లంఘించిందని పిటిషనర్లు ఆరోపించారు. చట్టం నిర్దేశించిన ప్రమాణాలు, విధివిధానాలను పక్కనబెట్టి వార్డుల సరిహద్దులు ఖరారు చేశారని పేర్కొన్నారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, సమాన ప్రాతినిధ్యం దెబ్బతింటుందని వాదించారు. ప్రభుత్వం తరఫు న్యాయవాదులు, పిటిషనర్ల తరఫు న్యాయవాదుల వాదనలు విన్న హైకోర్టు, ప్రాథమికంగా ఈ అంశంలో విచారణ అవసరముందని అభిప్రాయపడింది. పూర్తి విచారణ ముగిసే వరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం సముచితం కాదని భావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

హైకోర్టు తాజా ఆదేశాలతో జీహెచ్‌ఎంసీ ఎన్నికల షెడ్యూల్‌పై అనిశ్చితి నెలకొంది. డీలిమిటేషన్ ప్రక్రియపై తుది తీర్పు వెలువడిన తర్వాతే ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని న్యాయ, రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యం కలిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు హైకోర్టు మధ్యంతర ఆదేశాలు కీలక మలుపుగా మారాయి.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

### - ఉద్యమకారులకు స్థలం, ఇంటి నిర్మాణ సహాయం, నెలవారీ పెన్షన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్



ఖమ్మం జూలై 20( ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కోరారు. హైదరాబాద్‌లోని అమర జ్యోతి స్మృతి వనంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఉద్యమ సంస్థలు, సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు శ్రీ రాముల నాయక్, శ్రీ కోదండ రాము, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షల ఆర్థిక సహాయం, నెలకు రూ.25 వేల పెన్షన్ అందించడంతో పాటు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కమిటీకి విజ్ఞప్తి చేశారు.

ఈ సూచనలపై కమిటీ సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యమకారుల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి. కృష్ణారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బిలి భరత్ చంద్ర, జిల్లా నాయకులు అశోక్ సింగ్, కొట్టే ఉపేందర్, షేక్ యాకూబ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మెంతిన సంజీవరావు, తుడుం దెబ్బ జాతీయ కార్యదర్శి రమణాల లక్ష్మయ్య, వసంతరావు, పృథ్వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే

# రైతుల ఆదాయం పెరుగుతుంది

మొదటి పేజీ తరువాయి...

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమని పేర్కొన్నారు.

రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు. దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ.1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. 1991-92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ.23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ పరిశ్రమకు అవసరమైన రహదారి మౌలిక సదుపాయాలను టీజీఐఐసీ ద్వారా త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడి రైతులు పండించే పంటలకు స్థానికంగానే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. దీని వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు. రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి సుమారు రూ.17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.

ఇటీవల తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సాయం జమ చేశామని తెలిపారు. నాగార్జునసాగర్, కృష్ణా జలాలు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్, ఎన్మూర్-రాజీవ్ లింక్ కాలువల ద్వారా లభించే నీటిని వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని సూచించారు. కొణిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయని, దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు.

### సమష్టిగా నిలబడదాం, రైతులు,

# ప్రజలను కాపాడుకుందాం

మొదటి పేజీ తరువాయి...

ఎదుర్కొనేం దుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై, ఇతర అభివృద్ధి కార్యకలాపాలపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావాన్ని ప్రజలపై పడనీయొద్దని, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్, పశుసంవర్ధకం సహా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జూలై 31 నాటికి శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖలు యుద్ధ యుద్ధప్రాతిపదికన పనులు చేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు యుద్ధప్రాతిపదికనపనిచేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ కలెక్టరేటులో సోమవారం నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎల్‌నినో కంటింజెన్సీ సమీక్ష సమావేశంలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల పరిస్థితులను శాఖల వారీగా మంత్రి సమీక్షించారు. సమావేశంలో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ఎల్‌నినో ఎక్స్‌పర్ట్ కమిటీ చైర్మన్ జి. చిన్నారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ షఫీ ఉల్లా,ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి(మహబూబ్ నగర్),జి మధుసూధన్ రెడ్డి(దేవరకద్ర), జె అనిరుధ్ రెడ్డి(జడ్చర్ల), కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి(నాగర్ కర్నూల్), తూడి మేఘా రెడ్డి(వనపర్తి), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి(గద్వాల), కసిరెడ్డి నారాయణ రెడ్డి(కల్వకుర్తి), డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ(అచ్చంపేట) వీర్లపల్లి శంకర్(షాద్ నగర్), విజయుడు(ఆలంపూర్) ఇతర ప్రజాప్రతినిధులు, ఐదు జిల్లాల కలెక్టర్లు ఖుష్బూ గుప్తా(మహబూబ్ నగర్), ఆదర్శ సురభి(వనపర్తి), సి హెచ్ ప్రియాంక(నారాయణ పేట), షేక్ రిజ్వాన్ భాషా(గద్వాల), హేమంత్ కేశవ్ పాటిల్(నాగర్ కర్నూల్),రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివ సేనా రెడ్డి,రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత, మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ మేయర్ జి.మమత,ఉమ్మడి జిల్లామున్సిపల్ చైర్మన్ అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శాఖల వారీగా ప్రస్తుత పరిస్థితులను, భవిష్యత్ కార్యాచరణను అధికారులు మంత్రికి వివరించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణంగా ఈ సమయానికి నమోదు కావాల్సిన వర్షపాతంతో పోలిస్తే సుమారు 40 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి శాఖ ముందస్తు ప్రణాళికతో పనిచేస్తేనే ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా తగ్గించగలమన్నారు. ఎల్‌నినో అంటే ఏమిటి, దాని ప్రభావం ప్రజల జీవితాలపై, వ్యవసాయంపై ఎలా ఉంటుందో గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అనవసర ఆందోళన కలగకుండా శాస్త్రీయ సమాచారం అందించాలని సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు కృష్ణా నది జలాలపైనే ఆధారపడి ఉన్నాయని, కర్ణాటకలోని ఆల్మట్టి జలాశయం నిండిన తర్వాతే దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం వచ్చే పరిస్థితి ఉంటుందని అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి స్పందిస్తూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను అత్యంత సమర్థంగా వినియోగిస్తూ తాగునీటికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ప్రజలకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పనిచేయని హ్యాండ్‌పంపులు, బోర్లను వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. భూగర్భ జలాల మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే కార్యక్రమాలను వేగవంతం చేయాలని, బోర్‌వెల్ రీచార్జ్, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు, పర్కొలేషన్ ట్యాంకులు, ఇతర నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టి భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు శాస్త్రీయ సూచనలు అందించాలని మంత్రి ఆదేశించారు. అధిక నీటి అవసరం ఉండే పంటలకు బదులుగా తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో పూర్తయ్యే పూలు, ఉద్యాన పంటలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు విత్తనాలు, సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని, అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని, వ్యవసాయం, తాగునీటి అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. తాగునీటి కొరత కారణంగా నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవసరమైన మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, అత్యవసర వైద్య సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, డయేరియా, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి వ్యాధుల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు, క్లోరినేషన్, ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించినట్లే, ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నియమించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూమ్ ను, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. జూలై 31 నాటికి అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలు, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాటి అమలుకు అవసరమైన అదనపు బడ్జెట్ కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఒక్కోసారి కుంభవృష్టి వర్షాలు పడి వరదలు వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో.. ఇందుకు కూడా అధికారులు సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు.

ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఆకస్మిక వరదల వల్ల ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. పంచాయతీరాజ్, మునిసిపల్ డిపార్ట్‌మెంట్, నీటి పారుదలశాఖ అధికారులు ఈ అంశంపై కూడా శ్రద్ధ పెట్టాలని మంత్రి సూచించారు.

## తిరుపతిలో నాట్య గురువు శ్రీ వాణికి ఘన సన్మానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 20 (ప్రజా కలం) తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అభినయ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో మెట్‌పల్లికి చెందిన మీనాక్షి నిత్య కళానిలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో కళానిలయానికి చెందిన 35 మంది విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలతో విశేష ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా అభినయ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు బి.ఎన్. రెడ్డి నాట్య గురువు నవరస నాట్య మయూరి శ్రీ వాణి మరియు గుర్రాల గంగాధర్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు హనుమా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభకు నాట్య గురువుల శిక్షణే కారణమని పలువురు ప్రశంసించారు.

## న్యాయం జరిగేలా చూడాలి

### – జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
### – గ్రీవెన్స్ డేలో 21 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ




జగిత్యాల ప్రతినిధి జులై 20 (ప్రజా కలం) జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 21 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎస్పీ, వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే గ్రీవెన్స్ డే నిర్వహణ లక్ష్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి వినతులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రాస్తారోకో



మల్లాపూర్, జూలై 20 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడాది చెరుకు రైతుల సమస్యల పరిష్కారం కోసం మల్లాపూర్ నుంచి షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర చేపట్టామని, ఏడాది గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో భారీ రాస్తారోకో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, డాక్టర్ అనూప్ రావు, వడ్డేపల్లి శ్రీనివాసన్, నరేందర్ రెడ్డి, గుంటుక సదాశివ, ఎర్ర లక్ష్మి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

### – సాగునీరు,విద్యుత్ అందక రైతన్నల నిరాశ
### – కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం

పెద్దపల్లి,జూలై 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లాలో సాగునీరు,విద్యుత్ అందక రైతన్నలు తీవ్ర నిరాశలో కూరుకుపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం



పట్టించుకోకపోవడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిల్లాలోని డి-83, డి-86 కాలువల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో,అలాగే వ్యవసాయానికి సరిపడా విద్యుత్‌ను సమృద్ధిగా సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరాను కల్పించి ఆందోళనలో ఉన్న రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం,జిల్లా వైస్ ప్రెసిడెంట్ శనిగరం రమేష్,జిల్లా నాయకులు కంకణాల జ్యోతి బాసు,భూషణ్,వేణి శ్రీనివాస్ గౌడ్,తూడి రవీందర్,మనోహర్, కొమ్మురిశెట్టి రమేష్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిని సస్పెండ్ చెయ్యాలి

### జనసేన పార్టీ డిమాండ్

ప్రజాకలం,జులై20,(కరీంనగర్ ప్రతినిధి)

కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులను లైంగికంగా వేధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వీరిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని సోమవారం జనసేన పార్టీ కరీంనగర్ నియోజకవర్గం నాయకులు కాస రాజు,రాజి రెడ్డి మేయర్ కొలగాని శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నడు లేని విధంగా లైంగిక వేదింపులు ఆరోపణలు రావడం చాలా బాధాకరమని ఉద్యోగులు తమ పని తను చేసుకునే సందర్భంలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడి ఇష్టం వచ్చినప్పుడు ఫోన్ చేయడం, బెదిరించడం ఏదో పని చెప్పి నువ్వు పని చేస్త లేవు నీపై ఉన్నత స్థాయి అధికారులకు పిర్యాదు చెప్తామని చెప్పి లొంగదీసుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. మహిళలకు ఎంత భద్రత ఉందో అర్థం అవుతుంది అన్నారు. నిత్యం ఏదో ఒక పనిమీద వందలాదిమంది మహిళలు మున్సిపల్ కార్యాలయానికి వస్తారని ఇలాంటి సంఘటనలు బయట తెలిస్తే రావడానికి కూడా భయపడతారని పేర్కొన్నారు. మేము చెప్పిన చోటికి రాకుంటే నీ ఉద్యోగం పీకేస్తామని హుకుం జారీ చేసి



లొంగదీసుకోవాలనేటువంటి కుట్రలకు పాల్పడడం సిగ్గుచేటు చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మహిళ ఉద్యోగులను వేధింపులు చేస్తున్నారని ఉన్నతాధికారులకు చెబితే నీవు అధికారులకు చెపుతావా అని బెదిరించి ఇంకా ఎక్కువ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే మహిళ ఉద్యోగినిని వేధింపులకు గురి చేస్తున్న ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని, వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు కాస రాజు డిమాండ్ చేశారు. స్పందించిన మేయర్ ఈ సమస్య పైన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ గారితో రేపు చర్చించి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర్ల శ్రీనివాస్, అన్వేష్ రెడ్డి, పొన్నాల తిరుపతి, మహాదేవ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు నాలుకల ధోరణితో విద్యుత్ ఉద్యోగులకు ఇక్కట్లు

### భద్రాచలం విద్యుత్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం : విద్యుత్ శాఖ జేఏసీ



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 20(ప్రజా కలం) విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని విద్యుత్ శాఖ జేఏసీ నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో విధంగా వ్యవహరించడం వల్ల విద్యుత్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రభుత్వాల ఈ "రెండు నాలుకల ధోరణి" కారణంగా విద్యుత్ రంగ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం విద్యుత్ ప్లాంట్‌తో పాటు తెలంగాణలోని ఇతర థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. విద్యుత్ రంగం ప్రజా అవసరాలకు సంబంధించిన కీలక రంగమని, దీనిని ప్రైవేటీకరిస్తే వినియోగదారులపై అదనపు భారం పడటమే కాకుండా ఉద్యోగుల భద్రత కూడా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు విద్యుత్ సంస్థల నిర్వహణ బాధ్యతలను ఉద్యోగులకు అప్పగిస్తే ఏడాదిలోనే లాభాల బాట పట్టించి చూపిస్తామని జేఏసీ నాయకులు సవాల్ విసిరారు. ఉద్యోగుల అనుభవం, నైపుణ్యం, అంకితభావంతో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయగలమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం "నీళ్లు-నిధులు-నియామకాలు" లక్ష్యాలతో ఏర్పడిందని గుర్తు చేసిన నాయకులు, స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. స్థానిక నిరుద్యోగులకు ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో ఆర్టిజన్, ఏఎన్ఎం, పీఏ, పీసీసీ వంటి విభాగాల ఉద్యోగుల మధ్య వేతనాలు, హోదాలు, సౌకర్యాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పదోన్నతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలని కోరారు. భద్రాచలం విద్యుత్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ ఎండి హాజీజ్, డివిజన్ చైర్మన్ మునుగురి లక్ష్మణ్, కార్యదర్శి జరుపుల హరిప్రసాద్, సామల్ల రవీందర్, బోయినపల్లి అశోక్, జిందం శంకర్, కో-కన్వీనర్ పి. రవి, బొంబాయి రఘుపతి, ఎండి కరీం, జిందం ప్రసాద్, మహేశ్, గసికంటి రాము, రాజశేఖర్, జిందం శరణ్య, సాంబరి రష్మిత, లక్ష్మి తదితర విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు

## దరఖాస్తుల ఆహ్వానం

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 20 (ప్రజా కలం) జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న నాలుగు అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే. వెంకయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కళాశాల విద్యా కమిషనర్ అల్లంరాజు శ్రీ దేవసేన మరియు మల్టీ జోన్-1 జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు వెల్లడించారు. కళాశాలలో తెలుగు, రాజనీతి శాస్త్రం, వాణిజ్య శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాల్లో ఒక్కో పోస్టు చొప్పున మొత్తం నాలుగు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు కళాశాల కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ తో



పాటు యూజీసీ-నెట్, సెట్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు బయోడేటా, విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా జతచేయాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు జగిత్యాల పట్టణంలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. ఆలస్యంగా హాజరైన అభ్యర్థుల దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ కే. వెంకయ్య తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్‌వోడి ఏ. మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ సిబ్బందికి అందని వేతనాలు

### - బిల్లులు మంజూరు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి,జూలై 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ ప్రీ-మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ వసతి గృహాల్లో పగలు,రాత్రి వేళల్లో సేవనందిస్తున్న వాచ్‌మెన్లు, పారిశుద్ధ్య సిబ్బందికి చెల్లించాల్సిన బిల్లులు గత మూడేళ్లుగా చెల్లించకుండా నిలిపివేయడంపై గణ శ్రీ సాయి సర్వీసెస్ అధినేత శ్రీనివాస్ నాగపురి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాగపురి మాట్లాడుతూ 2023-24, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను నిరంతరం సేవలు అందించిన ఏజెన్సీలకు రావాల్సిన నిధులు రాకపోవడంతో,జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులకు ఎన్నిసార్లు విజ్ఞాపన పత్రాలు సమర్పించినా అధికారులు కాలయాపన చేస్తున్నారే



తప్ప బిల్లుల మంజూరుకు ఎలాంటి చొరవ చూపడం లేదని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. పక్కనే ఉన్న కరీంనగర్,మంచిర్యాల జిల్లాల్లో ఇదే శాఖ పరిధిలోని బిల్లులు 2025 జూలై నాటికే పూర్తిగా మంజూరైనప్పటికీ, పెద్దపల్లి జిల్లాలోనే మూడేళ్లుగా బిల్లులు ఆగిపోవడంతో సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించడం భారంగా మారి కన్నీరుమున్నీరవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పక్క జిల్లాల్లో నిధులు సజావుగా విడుదలవుతున్నప్పుడు ఇక్కడే ఈ తరహా నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించిన శ్రీనివాస్ నాగపురి,జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని తక్షణమే పెండింగ్ బిల్లులను పరిశీలించి వాటిని వెంటనే మంజూరు చేసేలా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించాలని కోరినట్లు తెలిపారు.

### మెట్‌పల్లి త్రిశక్తి దేవాలయంలో

## ఘనంగా ఐదవ వార్షికోత్సవ వేడుకలు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 20 (ప్రజా కలం)



పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో ఆలయ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పుణ్యవచనం, 108 కలశాలతో మహాభిషేకం, యజ్ఞ కార్యక్రమం, పూర్ణాహుతి, తీర్థప్రసాదం పంపిణీ అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి జువ్వడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, టీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రఘు తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ధ్యానపెల్లి రాజారాం, బేతు భాస్కర్, ఉడుత శ్రీనివాస్, అన్నం నాగరాజు, గుజ్జేటి శ్రీనివాస్, ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## వార్డు కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలి

### మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతి




మెట్‌పల్లి :(కోరుట్ల) ప్రతినిధి జులై 20 (ప్రజా కలం)

పట్టణానికి చెందిన ధ్యావరశెట్టి దీపిక అరుణ్‌కుమార్ సోమవారం మున్సిపల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దీపికా మాట్లాడుతూ, 7వ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప ఆమె భర్త ధర్మపురి వేణుగోపాల్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. తాను గతంలో ఇంటి నిర్మాణం చేపట్టి, సొంత ఖర్చుతో డ్రైనేజీ నిర్మాణం కూడా చేసుకున్నప్పటికీ, సరైన స్థాయిలో విచారణ చేపట్టకుండా తనకు నోటీసు జారీ చేశారని తెలిపారు. అంతేకాకుండా పోలీస్ స్టేషన్‌లో తనపై ఫిర్యాదు చేయించడం కూడా వ్యక్తిగత కక్షతో చేసిన చర్యేనని ఆరోపించారు. వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలను నిలువరించి, పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి సంబంధిత వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు ధ్యావరశెట్టి దీపిక అరుణ్‌కుమార్ తెలిపారు.

## పలు గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు

### - ఎండపల్లి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో



ఎండపల్లి, జూలై 20:(ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో సోమవారం రోజున పలు గ్రామాల లో గుల్లకోట, మారేడుపల్లి, ముంజంపల్లి, పడ్కాల్ గ్రామాల లో ఎండపల్లి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏ ఈ ఓ లు మాట్లాడుతూ ఎఫెక్ట్ వర్షాభావ పరిస్థితిలలో మెట్ట పంటల సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వ హించడం జరిగింది. ఎలినినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవని ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు తక్కువ నీటితో సాగయ్యే మెట్ట పంటలను ప్రాధాన్యంగా సాగు చేయాలని ఏ ఈ ఓ లు సూచించారు. ఆయిల్ పామ్, పెసలు, మిను ములు, కందులు, సోయాబీన్, వేరుశనగ, జొన్న, పొద్దుతిరుగుడు వంటి పంటలు తక్కువ నీటితో మెరుగైన దిగు బడిని అందిస్తాయని వీటి సాగుతో పెట్టుబడి భారం తగ్గడం తో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుంద ని వివరించారు. చీడపీడల నివారణకు తగిన జాగ్ర త్తలు తీసుకుంటే దిగుబడి మరింత మెరుగుపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లు, గొల్లపెల్లి మల్లేశంగౌడ్, పంచాయతీ కార్యదర్శులు, నవీన్ఎ. ఈ. ఓ. బలిజపల్లి సందీప్, కళ్యాడపు మౌనిక, సుత్రువు లావణ్య, వార్డు మెంబెర్స్, రైతులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం ను పట్టుకున్న సివిల్ సప్లై అధికారి

### - సివిల్ సప్లై అధికారి మిరియాల వెంకటరాజు దరఖాస్తు మేరకు
### - ఆటో నడుపుతున్న చింతల రాజు పై కేసు నమోదు చేసిన ఎస్ఐ

ధర్మారం, జూలై 20 : ( ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తూరు గ్రామం లో సోమవారం రోజున ఉదయం పిడిఎస్ బియ్యం లోడు తో వెళ్తున్న ఒక ట్రాలీ ఆటో ని సివిల్ సప్లై అధికారి అయినా మిర్యాల వెంకటరాజు ఆటోను ఆపి అట్టి ఆటో ని తనిఖీ చేయ గా అందు లో 09 బస్తాల ప్రభుత్వం వారిచే సరఫరా చేయబడిన బియ్యం అందాద 03 క్వింటాల్లు పిడిఎస్ బియ్యం ఉన్నవి. వెంటనే అట్టి ఆటో నడుపు తున్న వ్యక్తి వివరాలు తెలుసుకోగా చింతల రాజు గ్రామం రాజారాంపల్లి అని తెలిసినది. ఇట్టి విషయం పై సివిల్ సప్లై అధికారి అయినా మిర్యాల వెంకట రాజు దరఖాస్తు ఇవ్వగా చింతల రాజు పై కేసు నమోదు చేసినట్లు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ప్రజా కలం
మంగళవారం, జూలై 21, 2026

# బ్రాండ్ భారత్

కాంగ్రెస్ నిర్మించిన వ్యవస్థలు కేవలం ఒక దేశాన్ని నడిపితే.. బీజేపీ సృష్టిస్తున్న సంస్కరణలు ఒక అజేయమైన గ్లోబల్ బ్రాండ్‌ను ఆవిష్కరిస్తున్నాయి. వందేళ్ల తర్వాత దేశ చరిత్రను తిరగేస్తే.. కనిపించేది పాత పరిపాలనా పుటలు కాదు, సరికొత్తగా ప్రపంచాన్ని శాసిస్తున్న బ్రాండ్ భారత్ విశ్వరూపం!"బీజేపీ బ్రాండ్ ఆవిష్కృతమవుతోంది. అయితే ఈ బ్రాండ్ మత రాజకీయాలు లేదా హిందూత్వ రాజకీయాలు లేకపోతే ఆ పార్టీ భావజాలంతో సంబంధం ఉన్నది కాదు. ఓ కొత్త భారత దేశాన్ని ప్రపంచం ముందు ఆవిష్కరించబోతున్నారు. అందుకే ఈ పార్లమెంట్ సమావేశాలే సాక్ష్యం కానున్నాయి. నిన్నటివరకు కేవలం సదస్సులకో, మేధోమథనాలకో లేదా కేవలం రాజకీయ పార్టీల మేనిఫెస్టోలకో పరిమితమైన ఊహాజనిత సంస్కరణలు.. ఇప్పుడు ఆ ఊహల పరిధిని దాటి పార్లమెంట్ గడప తొక్కి చట్టరూపం దాల్చబోతున్నాయి. దేశ భవిష్యత్తును, భౌగోళిక–రాజకీయ స్వరూపాన్ని సమూలంగా మార్చేయగల సంచలన రాజ్యాంగ సవరణ బిల్లులను కేంద్ర ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా పార్లమెంట్‌లో ప్రవేశపెడుతోంది. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన వ్యవస్థాగత మార్పులకు తావులేకుండా, కాలంచెల్లిన సంప్రదాయాలను బద్దలు కొడుతూ నవభారత నిర్మాణానికి ఈ నిర్ణయాలు పునాది వేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు, నియోజకవర్గాల శాస్త్రీయ పునర్విభజన, వన్ నేషన్ ? వన్ ఎలక్షన్, ప్రధాని, సీఎంలపై అనర్హత వంటి విప్లవాత్మక అడుగులు కేవలం చట్టపరమైన సవరణలు మాత్రమే కావు; అవి దేశ పరిపాలనా ముఖచిత్రాన్ని మార్చే సరికొత్త బ్రాండ్. నిరంతర ఎన్నికల జాతర నుంచి దేశాన్ని విముక్తం చేసి, రాజకీయ స్థిరత్వాన్ని , పారదర్శకతను జాతీయ అజెండాగా మార్చడమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రస్థానం, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత శక్తివంతంగా నిలబెట్టబోతోంది. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన పరిపాలనా రంగానికి చరమగీతం పాడుతూ, కాలంచెల్లిన సంప్రదాయాల స్థానంలో నవభారత నిర్మాణానికి ఈ చరిత్రాత్మక నిర్ణయాలు అజేయమైన పునాది వేయనున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు, దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సమతుల్యత కోసం ఉద్దేశించిన 'ది డీలిమిటేషన్ బిల్లు 2026 , దేశమంతటా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా రూపొందించిన వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ వంటి అడుగులు కేవలం చట్టపరమైన మార్పులు మాత్రమే కావు. ఇవి నిరంతర ఎన్నికల జాతర, రాజకీయ అస్థిరతల నుంచి దేశాన్ని విముక్తం చేసే సరికొత్త వ్యూహాత్మక అస్త్రాలు. వీటికి తోడు, క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ లేదా శిక్ష పడితే ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా తక్షణమే పదవులు కోల్పోయేలా చట్టాల్లో తేవాలనుకుంటున్న పారదర్శక మార్పులు.. రాజకీయాల్లో జవాబుదారీతనానికి సరికొత్త అర్థాన్ని ఇస్తున్నాయి. ఈ విప్లవాత్మక సంస్కరణల సమాహారమే యావత్ భారతదేశాన్ని ఒక పటిష్టమైన, నైతికమైన ప్రగతి పథంలోకి నడిపించబోతోంది. అన్నీ అనుకుంటాం కానీ సాధ్యమేనా? అని దశాబ్దాలుగా సగటు భారతీయుడు సందేహించిన ప్రతి అసాధ్యమైన నిర్ణయాన్ని సుసాధ్యం చేసి చూపిస్తోంది ప్రస్తుత భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి. వ్యవస్థల్లో వేళ్లూనుకుపోయిన అవినీతిని, నిర్ణయాత్మక లోపాలను నిర్మూలిస్తూ సాగుతున్న ఈ ప్రస్థానం భారత ప్రజాస్వామ్యానికే ఒక రక్షణ కవచం. అయితే, ఇక్కడ రాజకీయ వాస్తవికతను నిశితంగా పరిశీలిస్తే.. ఎన్డీఏ అనేది కేవలం సాంకేతిక భాగస్వామ్య కూటమి మాత్రమేనని స్పష్టమవుతుంది. ఈ సాహసోపేతమైన, అచంచలమైన నిర్ణయాల వెనుక ఉన్న అసలైన చోదక శక్తి, వందకు వంద శాతం రాజకీయ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీ ? అమిత్ షా ద్వయానికే దక్కుతుంది. ఈ ఇద్దరు నాయకుల అద్భుతమైన రాజకీయ సంకల్పం, జాతీయ ప్రయోజనాలే పరమావధిగా సాగించే మైండ్ గేమ్.. ప్రాంతీయ పార్టీల బ్లాక్‌మెయిలింగ్ పాలిటిక్స్‌కు, ఒత్తిళ్లకు శాశ్వతంగా తాళం వేశాయి. ఎలాంటి తొట్రుపాటు, తడబాటు లేని స్థిరత్వంతో కూడిన ఈ నయా రాజకీయం, దశాబ్దాలుగా పేరుకుపోయిన పాత ముద్రలను చెరిపేస్తూ 'బీజేపీ బ్రాండ్ భారత్'ను ఆవిష్కరిస్తోంది. ప్రాంతీయ సెంటిమెంట్ల నడుమ కూడా జాతీయ సమగ్రతను కాపాడుతూ సాగుతున్న ఈ మహా సంస్కరణల పర్వం,. ప్రాంతీయ శక్తులు ఒకవైపు ఒత్తిడి పెంచుతున్నా, వాటిని సమర్థవంతంగా సమతూకం చేస్తూ, రాజీలేని వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. వందకు వంద శాతం రాజకీయ స్థిరత్వంతో, పటిష్టమైన సుదీర్ఘ వ్యూహంతో తాము అనుకున్న విధంగా దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మిత్రపక్షాలను ఎక్కడా నొప్పించకుండానే, వారితో సున్నితమైన రాజకీయ సమన్వయాన్ని పాటిస్తూనే.. తమ జాతీయ ఎజెండాను బలంగా అమలు చేయడం వీరి ప్రత్యేకత. సంకీర్ణ బంధాల పరిమితులను అధిగమించి, ఆధునిక భారతదేశ పరిపాలనపై సరికొత్త బీజేపీ బ్రాండ్ ముద్రను మోదీ–షా ద్వయం అత్యంత శక్తివంతంగా వేస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. భారతదేశంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టడం అనేది నివురుగప్పిన నిప్పులాంటి తేనెతుట్టెను కదిలించడమే. దేశంలో జనాభా ప్రాతిపదికన స్థానాలను పెంచాల్సి వచ్చిన ప్రతిసారీ ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వచ్చాయి. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడిన తమకు సీట్లు తగ్గిపోతాయని, జనాభాను నియంత్రించని ఉత్తరాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాధాన్యత పెరిగిపోతుందనే భయాందోళనలు దశాబ్దాలుగా నడుస్తున్నాయి. చాలా ప్రాంతీయ పార్టీలు ఈ అంశాన్ని ఒక సెంటిమెంట్‌గా మార్చి, జాతీయ సమగ్రతకు భంగం కలిగేలా ప్రాంతీయ విభేదాలను రగల్చడం ద్వారా స్వార్థ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశాయి. అయితే, ఈ తీవ్రమైన భౌగోళిక–రాజకీయ సంక్షోభానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన వ్యూహాత్మక 50 శాతం పెంచే మోడల్ శాశ్వత పరిష్కారాన్ని చూపింది. ఈ విప్లవాత్మక ఫార్ములా ప్రకారం ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలను 815కు పెంచబోతున్నారు. దీనివల్ల దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి కూడా ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్య తగ్గకపోగా, దక్షిణాది రాష్ట్రాల సీట్లు ప్రస్తుతం ఉన్న 129 నుండి ఏకంగా 195కు పెరుగుతాయి. అత్యంత అద్భుతమైన వ్యూహం ఏమిటంటే, సభ మొత్తం స్థానాలు పెరిగినప్పటికీ, లోక్‌సభలో ఆయా రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య శాతం ఏమాత్రం మారకుండా అలాగే కొనసాగుతుంది. ఈ చాకచక్యమైన లెక్కల సూత్రంతో ప్రాంతీయ పార్టీల ఆందోళనలకు, సెంటిమెంట్ రాజకీయాల నోళ్లకు పూర్తిగా తాళం పడింది. ఇది కూడా అన్యాయమేనంటూ కొందరు సంకుచిత రాజకీయం కోసం పైపైకి విమర్శలు గుప్పించవచ్చు గాక, కానీ అంతర్గతంగా ఏ రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లడం లేదు కాబట్టి, పార్లమెంట్‌లో ఈ బిల్లుకు ముక్తకంఠంతో మద్దతు ఇవ్వక తప్పని అనివార్య పరిస్థితి ప్రాంతీయ పార్టీలకు ఏర్పడింది. ఈ చారిత్రాత్మక డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్న మహిళా రిజర్వేషన్ల బిల్లు కూడా చట్టసభల్లో సగభాగమైన స్త్రీ శక్తికి సముచిత స్థానాన్ని కల్పిస్తూ భారత రాజకీయ, సామాజిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేయబోతోంది. 2029 నాటికి వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ విధానాన్ని పూర్తి స్థాయిలో అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ద్వారా, ఐదేళ్ల కాల పరిమితిలో కనీసం నాలుగేళ్ల పాటు ఎటువంటి పొలిటికల్ అడ్డంకులు లేకుండా నిరంతరాయంగా పాలనపై, దీర్ఘకాలిక సంస్కరణలపై దృష్టి పెట్టే అద్భుత అవకాశం పాలకులకు లభిస్తుంది. జాతీయ , ప్రాంతీయ పార్టీల మధ్య ఓటింగ్ సరళిలో వచ్చే అసమతుల్యత వంటి కొన్ని సాంకేతిక, రాజ్యాంగపరమైన సవాళ్లు ఇందులో ఉన్నప్పటికీ, వాటన్నింటినీ చట్టబద్ధంగా అడ్రస్ చేయగల వ్యూహాత్మక చతురత ఈ ప్రభుత్వానికి ఉందని నిరూపితమైంది దీనికి తోడు, భారత రాజకీయాన్ని ప్రక్షాళన చేసే దిశగా మరో సంచలన సంస్కరణ తెరపైకి వస్తోంది.

# నంది మేడారం రిజర్వాయర్ లో నీటి మట్టాన్ని పరిశీలించిన మాజీ మంత్రి



ధర్మారం, జూలై 20 :
( ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో నంది రిజర్వాయర్ లో స్థాయికి పడిపోయిన నీటిమట్టాన్ని పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీళ్ళ లేక ఎండిపోయిన రిజర్వాయర్ లో కబడ్డీ, క్రికెట్ ఆడి నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ?తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ అత్యంత ముందు చూపు తో రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఇరిగేషన్ రంగాన్ని అభివృద్ధి చేశారు.? అందు లో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రికార్డు సమయం లో పూర్తి చేసి రాష్ట్ర వ్యాప్తంగా నీటిని అందించా రని, అలాగే వేల సంఖ్యలో చెక్ డ్యామ్‌ల నిర్మాణం, ఎక్స్టెన్షన్ కెనాల్స్ ఏర్పాటు చెరువుల పూడికతీత పనులు చేపట్టారు. ?తాగు నీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచి నీటిని అందించే గొప్ప కార్య క్రమాన్ని విజయవంతం చేశారని గుర్తు చేశారు. ?భవి ష్యత్తులో ఎల్‌నినో ప్రభావం వల్ల కరువు కాటకాలు వచ్చినా తట్టుకునే విధంగా అనేక రిజర్వాయర్లను కేసిఆర్ నిర్మించారని ఆయన అన్నారు ధర్మపురి నియోజకవర్గం లో చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలనే ఉద్దేశం తో తాము మంత్రిగా ఉన్న సమయం లో కొన్ని ప్రతి పాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేయించామని గుర్తు చేశారు. రూపాయలు 16 కోట్లతో మ్యాదరి గండి ప్రాజెక్టు పనులను మంజూరు చేసి కాంట్రాక్టర్ ను కూడా కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. బొమ్మరెడ్డిపల్లి – కొత్తపల్లి ఎక్స్టెన్షన్ కెనాల్ ఎన్నో ఏళ్ల కల అయిన ఈ కెనాల్ ద్వారా పరిసర గ్రామాల్లోని చిన్న చిన్న పల్లెలకు నీరు అందు తుంది. దీనికి కూడా నిధులు మంజూరు చేసినా పనులు ముందుకు సాగడం లేదు దొంగతుర్తి చెరువు లింక్ రచ్చపల్లి, రామయ్య పల్లి, చింతలపల్లి, దొంగ తుర్తి గ్రామాలకు నీరు అందించేందుకు కుమ్మరి కుంట మెయిన్ కెనాల్ ద్వారా తాము అప్పట్లో గొప్ప ప్రయత్నం చేశామని కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఖానంపల్లి భీమన్న చెరువు ఆ గ్రామ ప్రజల చిరకాల కోరిక మేరకు దాదాపు 15 కోట్లు రూపాయలు వెచ్చించి పనులను మంజూరు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంద ని ఆరోపించారు. ఈ ప్రభు త్వం వచ్చిన తర్వాత కేవలం మాటలు చెప్పడం తప్ప చేతల్లో ఎక్కడా పనులు కనబడటం లేదని విమర్శించారు. ముఖ్య మంత్రి తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇదే విధానాన్ని అవలంబిస్తున్నారని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద 94 మీటర్ల ఎత్తుతో, అలాగే మేడిగడ్డ వద్ద 98–99 మీటర్ల ఎత్తులో పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నా ప్రభుత్వం పంపులను ఆన్ చేయడం లేదన్నారు. ఇప్పటికే వందల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలోకి పోతోందని రోజుకు 1 లక్ష క్యూసెక్కుల నీరు వెళ్తున్నా రోజుకు 3 టీఎంసీల నీటిని తోడే అవకాశం ఉన్నా ప్రభుత్వం పంపులు నడపడం లేదని ఆయన మండిపడ్డారు. రిటైర్డ్ ఇంజనీర్లు, రైతులు, ప్రజలు, ప్రతిపక్ష పార్టీల తరఫున కేటీఆర్, హరీష్ రావు, తామంతా మొత్తుకుంటున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ధర్మపురి మంత్రి లక్ష్మణ్ కుమార్, అలాగే చొప్పదండి ఎమ్మెల్యే "వరుణ హోమం" చేయడం చూస్తే నవ్వొస్తోందని కొప్పుల అన్నారు. దేవుడిని మొక్కడం, హోమాలు చేయడం తప్పు కాదని కానీ నీటిని పంప్ చేసే తాళం మీ చేతుల్లోనే ఉంచుకుని కన్నెపల్లి పంపులు ఆన్ చేయకుండా దేవుడి దగ్గరికి వెళ్లి దండం పెట్టడం ప్రజలను మభ్య పెట్టడమే అవుతుందని విమర్శించారు. హోమాలు చేయడం వల్ల మీకు పుణ్యం వస్తుందేమో కానీ ప్రజలకు నీళ్లు రావు కదా అని ప్రశ్నించారు. ?కాళే శ్వరం ప్రాజెక్టు అంటే కెసిఆర్ గుర్తొస్తారని ఆ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇస్తే కెసిఆర్ కు పేరు వస్తుందనే మూర్ఖపు ఆలోచనతో కేవ లం కక్ష సాధింపు కోసమే ప్రభుత్వం పంపులను ఆన్ చేయడం లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఇన్ని రోజులు కాళేశ్వరం కూలిపోయింది అని దుష్ప్రచారం చేశారని ఇప్పుడు నీళ్లు ఎత్తిపోస్తే ప్రభుత్వం పడిపోతుందనే భయంతో ఉన్నారని విమర్శించారు. ?గత నెలన్నర రోజులుగా వర్షాలు లేవు ఇప్పటివరకు దుక్కులు దున్నలేదు. అసలు రైతులు నారు పోయాలా వద్దా అనే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం చెప్పడం లేదు. ఒకవేళ నారు పోసినా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి వస్తే రైతులు తీవ్రంగా నష్ట పోతారు.?రిటైర్డ్ నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రేపు ఏదైనా జరుగ రానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ?కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మూర్ఖపు ఆలోచనలు వీడి కన్నెపల్లి పంప్ హౌస్ పంపులను వెంటనే ప్రారంభించి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల చెరువులు, రిజర్వాయర్లను నింపి, కరువును ఎదుర్కొనేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి




### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరం రూమ్ నెంబర్ 105 లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గోదావరిఖని కు చెందిన ఎం.శ్రీలత తనకు నర్సింగ్ రంగంలో విద్యా అర్హత అనుభవం ఉన్నాయని,ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ పోస్ట్ ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన గడ్డం పద్మ,కోట ఉషశ్రీ తమ తల్లి పేరు మీద దూళికట్ట గ్రామ శివారు సర్వేనెంబర్ 591 లో ఉన్న ఎకరం 12 గుంటల భూమి తమ చెల్లెలు తమకు తెలియకుండా విక్రయించిందని ఆ పొలాలను తమ పేరు మీద విరాసత్ కింద చేయాలనే కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగళ్ళ కుమారస్వామి గ్రామపంచాయతీ కార్యాలయం మిగులు పనులు,గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు 2023 నుంచి పెండింగ్ ఉన్నాయని,ఆ నిధులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బొడ్డుపల్లి శ్యామల తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువులపై సర్కార్ నిర్లక్ష్యం

### - అజీమ్ ప్రేమ్జీ స్ఫూర్తితోనే పేదరికం దూరం
### - బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్
### - దాసరి ఉష సహకారంతో విద్యార్థినీలకు స్కాలర్‌షిప్ పత్రాలు అందజేత




పెద్దపల్లి,జూలై 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఢిల్లీకి మూటలు మోసే నాయకులకు ఇస్తున్న ప్రాధాన్యతలో కనీసం ఒక్క శాతం కేటాయించినా పేద విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష సౌజన్యంతో ఏర్పాటు చేసిన అభినందన సభలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సుల్తానాబాద్ మహిళా కళాశాల,పెద్దపల్లి మదర్ థెరిస్సా ఇంజినీర్ కళాశాల,మంథని రోష్ని డిగ్రీ కళాశాల,సుల్తానాబాద్ శ్రీ వాణి డిగ్రీ కళాశాల,పెద్దపల్లి గాయత్రి డిగ్రీ కళాశాల,పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన దాదాపు 120 మంది విద్యార్థినీలకు అజీమ్ ప్రేమ్జీ స్కాలర్‌షిప్‌ల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత కుబేరుడైన అజీమ్ ప్రేమ్జీ తన సంపాదనలో కొంత భాగాన్ని పేద విద్యార్థుల,ముఖ్యంగా అమ్మాయిల ఉన్నత చదువుల కోసం వెచ్చించడం అభినందనీయమని కొనియాడారు.కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత భాగం పేద ప్రజలకు దారబోసే గొప్ప మనసు ఆయనది అని,పెద్దపల్లి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ వ్యాప్తంగా కాలేజీ యాజమాన్యాలకు చెల్లించాల్సిన రూ.12వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా,హైకోర్టును ఆశ్రయించి యాజమాన్యాలే నేరుగా విద్యార్థుల నుండి వసూలు చేసుకోవాలని ప్రభుత్వం వాదించడం సరికాదన్నారు.బర్లు కాసుకునే కుటుంబాలు,వ్యవసాయ కూలీలు,సన్నకారు రైతుల బిడ్డలు సాంకేతిక,వైద్య రంగాలలో ఉన్నత చదువులు చదవడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతగానో ఉపయోగపడిందని గుర్తుచేశారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి,కేసీఆర్ అద్భుతంగా కొనసాగించిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం భారం మోయలేమంటూ పక్కన పెట్టడం పేద విద్యార్థుల గొంతు కోయడమేనని విమర్శించారు.పేద విద్యార్థుల చదువులను రోడ్డున పడేసే ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు,ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష,బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు సిరవేణి మీడియా ఇంచార్జ్ ఎండి.మాలిక్ వివిధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి శ్రీనివాస్, రవీందర్,కమలాకర్,కళాశాలకు చెందిన 120 మంది విద్యార్థినీలు,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ యువ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఇట్టేడి శేఖర్ రెడ్డి నియామకం..



మల్లాపూర్, జూలై 20 (ప్రజా కలం)

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఇట్టేడి శేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండే గణేష్, నిజామాబాద్ (ఇందూరు) పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు యాదగిరి బాబులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, యువతను పార్టీ బలోపేతానికి సమీకరించేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఇట్టేడి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## భూ రీ-సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మల్లాపూర్, జూలై 20 ( ప్రజా కలం ప్రతినిధి)మల్లాపూర్ మండలంలోని నడికుడ గ్రామంలో కొనసాగుతున్న భూ రీ–సర్వే పనులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సోమవారం పరిశీలించారు. రీ–సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే పనులను పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతుల భూముల సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించి, ఎలాంటి వివాదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భూ యజమానుల నుంచి వివరాలు తెలుసుకుని, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రీ–సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, తహసీల్దార్ రామచందర్, సర్వేయర్ కుమారస్వామి, సర్పంచ్ తూర్పు సమత, ఉప సర్పంచ్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ కల్పించాలి

### - జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల వినతి

పెద్దపల్లి,జూలై 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే – ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు మల్లవర్జల వంశీ విద్యానంద్,జిల్లా కార్యదర్శి నారాయణదాసు అశోక్,తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం వినతిపత్రం సమర్పించారు.జిల్లాలో వివిధ దినపత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని,ప్రభుత్వానికి–ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు.గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని,జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య, జక్కుల సత్యనారాయణ,ఎండి జబ్బర్ ఖాన్,బాలసాని రాజయ్య,మంథని రమేష్,వీరమల్ల విద్యాసాగర్ రావు,ఆకుల రమేష్,తాటిపెల్లి శ్రీనివాస్, తిరుమల సురేష్,రంజిత్,జైపాల్,ఇబ్రహీం,జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఎల్ నినో ప్రభావం దృష్ట్యా వరి సాగుకు దూరం ఉండాలి

## ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం - జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్



పెద్దపల్లి,జూలై 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో,పెద్దపల్లి జిల్లాలోని రైతులు పంటల ఎంపికలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్ సూచించారు.జిల్లాలో భూగర్భ జలాలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని,రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి వినియోగం గల పంటలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.నీటి ఎద్దడిని తట్టుకునేలా రైతులు ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.వాతావరణ మార్పులను సమర్థవంతంగా తట్టుకునే క్లైమేట్ రెసిలియెంట్ పంటల్లో ఆయిల్ పామ్ ప్రధానమైనదని ఆయన పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు దీర్ఘకాలిక స్థిరమైన ఆదాయాన్ని పొందడమే కాకుండా నీటిని సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు.ఈ తోటల్లో కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి స్వల్పకాలిక అంతర పంటలను సాగు చేయడం ద్వారా ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.అదేవిధంగా బెండ,అలసంద,మిరప,టమాట,చిక్కుడు,మునగ వంటి స్వల్పకాలిక కూరగాయల పంటలు ఎల్ నినో పరిస్థితులకు చక్కటి ప్రత్యామ్నాయాలుగా నిలుస్తాయని తెలిపారు.అయితే అరటి,బొప్పాయి, సొరకాయ,బీరకాయ,కాకరకాయ,పొట్లకాయ వంటి అధిక నీరు అవసరమయ్యే పంటల సాగును ఈ సీజన్‌లో వీలైనంత వరకు మానుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బిందు సేద్యం మరియు మల్చింగ్ విధానాలను అనుసరించాలని సూచించారు.దీనివల్ల 40 నుండి 60 శాతం వరకు నీటిని ఆదా చేయడంతో పాటు పంట దిగుబడి,నాణ్యత పెరుగుతాయని, అవసరమైన చోట తుంపర సేద్యం ఉపయోగించాలని కోరారు.వర్షపు నీరు వృథా కాకుండా వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్లు,ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి నీటి సంరక్షణ చేపట్టాలని,పొలాల చుట్టూ ఎత్తుగా పెరిగే చెట్లను నివారించడం ద్వారా పంటలకు తగినంత సూర్యరశ్మి,గాలి అందడంతో పాటు నీటి పోటీ తగ్గుతుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్,కూరగాయలు,పూల పంటలు,పసుపు సాగుతో పాటు డ్రిప్,స్ప్రింక్లర్ వ్యవస్థలు,మల్చింగ్ పరికరాలపై సబ్సిడీలను అందిస్తోందని తెలిపారు.రైతులు ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని,ఆధునిక నీటి సంరక్షణ పద్ధతులు పాటిస్తూ,ఎల్ నినో సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొని అధిక లాభాలు గడించాలని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్ కోరారు.

# హైదరాబాద్ లో రాష్ట్ర ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం ప్రమాణం

## - ప్రతిభ కనబర్చిన 100 మంది విద్యార్థులకు సన్మానం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 20 (ప్రజా కలం) హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ కొత్తపేట్ బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో రాష్ట్ర ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం (పీపీఎల్) ఐదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రుల ఆత్మగౌరవ సభ, రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. పీపీఎల్ వ్యవస్థాపకుడు మచ్చా నరసన్న (మార్ఫ్య అంబేద్కర్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన సుమారు 100 మంది విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డి, చైతన్యపురి సీఐ నాగమల్లు, సీఐ సైదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య ప్రాధాన్యతను వివరిస్తూ విద్య ఒక్కటే కుటుంబాల భవిష్యత్తును మార్చగల శక్తి ఉందన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మచ్చా నరసన్న నూతన రాష్ట్ర కమిటీ నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, రాజకీయాలు, కుల, మతాలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగే




వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈదుల రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పత్రి లలితతో పాటు ఆకుల శీను, మాతంగి రాములు, మెడపట్ల మల్లేష్, మెట్ల శంకర్, తిరుపతి నాయక్, నాగుల జ్యోతి, గోరుమంతుల సురేందర్, మెట్ల మౌనిక, రవీందర్, కైతార రాములు, మారుపాక స్వరూపం, మోహన్ భూపతి, చింతకుంట స్వామి, జింక ఉదయ్, దాసరి శీను, స్వప్న, సంజీవ్, జె. రాము, రామకృష్ణ, భాగ్య, వీరస్వామి, రాములు, ములుగు శీను, జ్యోతి, కవిత, స్వామి తోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇస్రో తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగంలో ఖమ్మం యువ ఇంజనీర్‌కు కీలక బాధ్యత

## శ్రీ చైతన్య పూర్వ విద్యార్థి వినయ్ కుమార్ విజయంపై కళాశాల యాజమాన్యం హర్షం.



పాలేరు జూలై 20( ప్రజా కలం న్యూస్ )

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శ్రీహరికోటలో ఇటీవల విజయవంతంగా నిర్వహించిన భారతదేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగంలో ఖమ్మంలోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పూర్వ విద్యార్థి వినయ్ కుమార్ ఇంజనీర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించడం కళాశాలకు గర్వకారణమని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అత్యున్నత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమంలో తమ కళాశాల పూర్వ విద్యార్థి భాగస్వామి కావడం ప్రతి అధ్యాపకుడు, విద్యార్థి, యాజమాన్యానికి గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని వినయ్ కుమార్ తన విజయంతో మరోసారి నిరూపించారని అన్నారు.

కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ, నాణ్యమైన సాంకేతిక విద్య, ఆధునిక ప్రయోగశాలల్లో ప్రాయోగిక శిక్షణ, పరిశోధనా దృక్పథం, క్రమశిక్షణ, నైతిక విలువలు, అధ్యాపకుల నిరంతర మార్గదర్శకత్వం వల్లే విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. ప్రతిభను వెలికితీసే విద్యా వాతావరణాన్ని కళాశాల ఎల్లప్పుడూ కల్పిస్తోందని చెప్పారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, విద్యార్థి దశలో ల్యాబ్‌లలో పొందిన ప్రాయోగిక అనుభవం, చిన్న, పెద్ద ప్రాజెక్టులు, సాంకేతిక కార్యక్రమాల్లో పాల్గొనడం, పరిశ్రమలతో అనుసంధానం, అధ్యాపకుల ప్రోత్సాహం వినయ్ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. కళాశాలలో అలవర్చుకున్న క్రమశిక్షణ, సమయపాలన, సమస్యలను విశ్లేషించే నైపుణ్యం, జట్టు భావన వంటి లక్షణాలే నేడు అత్యున్నత సంస్థలో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించడానికి దోహదపడ్డాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు కేవలం డిగ్రీలను అందించడం మాత్రమే కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యే నైపుణ్యం కలిగిన ఇంజనీర్లను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ భవిష్యత్ సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతున్నామని చెప్పారు.

వినయ్ కుమార్ సాధించిన ఈ ఘనత కళాశాల విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని, మరెందరో యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ఈ విజయం ప్రేరణగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించే విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కళాశాల కట్టుబడి ఉందని వెల్లడించింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ డాక్టర్ వి. సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, మెకానికల్ విభాగాధిపతి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు వినయ్ కుమార్‌ను ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, తెలంగాణకు, కళాశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మొక్కల పెంపకంతో ఆరోగ్యవంతమైన జీవనం

## - గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

ప్రజా కలం జూలై 20 (గద్వాల ప్రతినిధి)

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి లభించి ఆరోగ్యమైన జీవితం అనుభవించవచ్చని పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం పెద్దపల్లి గ్రామంలోని వార్డులో ఇంటింటికి హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు...ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ప్రజలు మొక్కలను తమ ఇంటి ఆవరణలో నాటి, వాటిని సంరక్షించి పెద్దపల్లి గ్రామాన్ని ఆకుపచ్చ వనం లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని ఆమె ప్రజలను కోరారు.మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి నరసింహ, వార్డ్ సభ్యులు,పరుశరాముడు,గుడిసె కిష్టన్న,వెంకటేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.



# భాస్కర్ హత్య కేసులో

# నిందితులకు కఠిన శిక్ష తప్పదు

## ఉప్పరపెల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు

## చిత్రపటానికి నివాళులు- కుటుంబానికి ఆర్థిక చేయూత

## ప్రభుత్వం తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా



జులై 20 ప్రజాకలం ప్రతినిధి, (వరంగల్/వర్ధన్నపేట)

హైదరాబాద్ మాధాపూర్‌లో దారుణ హత్యకు గురైన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన సీనపెల్లి భాస్కర్ కుటుంబాన్ని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పరామర్శించారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్‌తో కలిసి భాస్కర్ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి,కుటుంబంలో ఒకరికి అంగన్వాడీ టీచర్ కానీ, లేక ఏదోఒక ప్రభుత్వ ఉద్యోగం అందించుటకు కానీ, ఎక్స్ గ్రేషియా తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని,అన్నారు.వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, భాస్కర్ హత్య అత్యంత దారుణమని, నిందితులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.దళితులపై జరుగుతున్న దాడులు సమాజానికి మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న యువకుడిని కోల్పోవడం తల్లిదండ్రులకు తీరని వేదన అని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆ బాధను ఎవరూ భర్తీ చేయలేరన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా నిలుస్తామని, అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మనుషులుగా పుట్టిన తర్వాత మరో మనిషి ప్రాణం తీసే హక్కు ఎవరికీ లేదని, కుల విద్వేషాలకు సమాజంలో తావు ఉండకూడదని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే రాకతో గ్రామంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు వారిని ఓదార్చారు. భాస్కర్‌కు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థాన చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ మరుపట్ల సాయికుమార్, మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, దళితరత్న అవార్డు గ్రహీత సీనపెల్లి కొమురయ్య,తుళ్ళ రవి, సమయ్య,శ్రీపాద సతీష్, నాంపల్లి యాదగిరి, బిర్రు మహేందర్ మాదిగ, విజయ్ మాదిగ, జక్కి గోపాల్ మాదిగ, గోలి సుధాకర్ మాదిగ, నాంపల్లి మలేష్ మాదిగ, సీనపెల్లి రాజు, కొండేటి బాలకృష్ణ, ఎర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి, ఇద్దరు అక్కల పథకంతో కొడుకు హత్య

## 48 గంటల్లో దుబ్బగూడెం హత్య కేసు చేదించిన పోలీసులు

## మద్యం వేధింపులే హత్యకు కారణమని పోలీసుల వెల్లడి

## తండ్రి, ఇద్దరు అక్కలు అరెస్ట్ - హత్యకు ఉపయోగించిన ఆయుధం స్వాధీనం

వాజేడు జూలై 20 (ప్రజాకలం)

ములుగు జిల్లా వాజేడు మండలం దుబ్బగూడెం గ్రామంలో సంచలనం సృష్టించిన మడే చలపతిరావు (35) హత్య కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. ప్రతిరోజూ మద్యం మత్తులో ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను వేధిస్తుండటంతో భరించలేక కన్న తండ్రి, ఇద్దరు అక్కలు కలిసి అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో కొడవలితో గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు నిత్యం మద్యం సేవించి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను దూషించడం, కొట్టడం, చిత్రహింసలకు గురిచేయడం అలవాటుగా మార్చుకున్నాడు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన తండ్రి, ఇద్దరు అక్కలు కలిసి హత్యకు పథకం రచించారు. ఈ నెల 16వ తేదీ అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న చలపతిరావును కొడవలితో గొంతు కోసి హత్య చేశారు.హత్య అనంతరం అనుమానం రాకుండా




సంఘటనను వేరే కోణంలో చూపించే ప్రయత్నం చేసినప్పటికీ, పోలీసులు సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాలు, విచారణలో లభించిన సమాచారంతో కేసును వేగంగా ఛేదించారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని స్వాధీనం చేసుకుని, నిందితులైన తండ్రి, ఇద్దరు అక్కలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసును అత్యంత వేగంగా చేదించిన పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ ను సీఐ ముత్యం రమేష్ అభినందించారు

# కోడిచర్ల తండాలో మోసాల వెంచర్‌కు గ్రామపంచాయతీ బ్రేక్..!

## - సర్వే పూర్తయ్యే వరకు అమ్మకాలు బంద్ చేయాలి

## - 10% భూమి ప్రభుత్వ భూమి అప్పగించే వరకు ఎలాంటి కార్యకలాపాలకు అనుమతి లేదు - కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ బాడీ ఏకగ్రీవ తీర్మానం



(కొత్తూర్ జులై 20 ప్రజా కలం ప్రతినిధి )

కొత్తూరు మండలం కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని సన్‌రైజ్ వెంచర్‌లో అనేక అక్రమాలు అవకతవకలు జరుగుతున్నాయని గ్రామపంచాయతీ పాలకవర్గం తీవ్ర ఆరోపణలు చేసింది. గ్రామపంచాయతీకి చట్టబద్ధంగా రావాల్సిన 10 శాతం భూమిని ఇప్పటికీ అప్పగించకపోవడం ప్రభుత్వానికి చెందిన ఒక ఎకరం ఒక గుంట భూమిని సర్వే చేసి గ్రామపంచాయతీకి అప్పగించకపోవడం, గ్రామ క్రీడా ప్రాంగణం రక్షణలో అధికారులు విఫలం కావడం వంటి అంశాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.వెంచర్‌లో జరుగుతున్న అక్రమాలు అధికారుల కంటికి కనిపించడం లేదా? ప్రజల ఫిర్యాదులు చెవులకు వినిపించడం లేదా అని గ్రామపంచాయతీ సభ్యులు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించారు.

ఇలాంటి పరిస్థితుల్లో కూడా వెంచర్ యాజమాన్యం ప్లాట్ల విక్రయాలు, కొనుగోళ్లు మరియు ఇతర కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ సమావేశంలో పాలకవర్గం ఈరోజు ఏకగ్రీవంగా కీలక తీర్మానం చేసింది. గ్రామపంచాయతీకి రావాల్సిన 10 శాతం భూమిని పూర్తిగా అప్పగించే వరకు, ప్రభుత్వ భూమి ఒక ఎకరం ఒక గుంటకు సర్వే పూర్తి చేసి గ్రామపంచాయతీకి అప్పగించే వరకు, గ్రామ క్రీడా ప్రాంగణాన్ని రక్షించే వరకు సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి విక్రయాలు, కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు లేదా ఇతర కార్యకలాపాలు జరగకుండా వెంటనే నిలిపివేయాలని తీర్మానించింది.అదేవిధంగా సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని గ్రామపంచాయతీకి అప్పగించాలని, గ్రామపంచాయతీకి హక్కుగా రావాల్సిన 10 శాతం భూమిని పూర్తి స్థాయిలో ఇప్పించాలని పాలకవర్గం డిమాండ్ చేసింది. అప్పటి వరకు సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి అమ్మకాలు, కొనుగోళ్లు, అభివృద్ధి పనులు లేదా ఇతర కార్యకలాపాలు నిర్వహించకూడదని గ్రామపంచాయతీ బాడీ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సమావేశంలో స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం లో సర్పంచ్ శాంతి నాయక్, ఉపసర్పంచ్ స్వప్న నాయక్, వార్డు సభ్యులు బిచ్య నాయక్, సంతోష్ నాయక్, వినోద్ నాయక్, లలిత నాయక్, శాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చదరంగ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత



గొల్లపల్లి జూలై 20 ప్రజాకలం ప్రతినిధి అంతర్జాతీయ చదరంగ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు చదరంగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల తో పాటు ప్రశంసా పత్రాలను లయన్స్ క్లబ్ ప్రతినిధులు విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ, చదరంగ క్రీడ మానసిక వికాసానికి, ఆలోచనా శక్తి పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుంది. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి మేధోపరమైన క్రీడల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, మాజీ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి, మాజీ కార్యదర్శి నరహరి, ప్రిన్సిపాల్ సుంకరి రవి క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు స్థానికులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద బాధితుడికి 108 సిబ్బంది సత్వర సేవలు

**ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు**

**ఈఎన్ టీ నాగరాజు, పైలట్ సాంబయ్య సేవలకు ప్రయాణికుల ప్రశంసలు**

జులై 20, ప్రజాకలం ప్రతినిధి (వరంగల్) వరంగల్ రైల్వే స్టేషన్‌లో సోమవారం



జరిగిన ప్రమాదంలో గాయపడిన ఓ ప్రయాణికుడికి 108 అత్యవసర వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. బీహార్ రాష్ట్రం, చంపరన్ జిల్లా, రతన్మాలా మండలం, కొధ్వ గ్రామానికి చెందిన టకేశ్వర్ కుమార్ (తండ్రి: ధ్వరిక్ మెహత) హైదరాబాద్ వైపు రైలులో ప్రయాణిస్తున్నాడు. వరంగల్ రైల్వే స్టేషన్‌లో రైలు ఆగిన సమయంలో నీటి సీసా తీసుకురావడానికి ప్లాట్‌ఫామ్‌పై దిగిన టకేశ్వర్ కుమార్, తిరిగి రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి ప్లాట్‌ఫామ్‌కు, రైలుకు మధ్య చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనను గమనించిన తోటి ప్రయాణికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 ఈఎన్ టీ నాగరాజు, పైలట్ సాంబయ్య ఘటనాస్థలికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అత్యంత వేగంగా స్పందించి వృత్తి ధర్మాన్ని చాటుకున్న 108 సిబ్బంది సేవలను తోటి ప్రయాణికులు అభినందిస్తూ, వారి అప్రమత్తత వల్ల బాధితుడికి సకాలంలో వైద్యం అందిందని ప్రశంసించారు.

## ఎనుగల్లులో 2 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ సింక్రనైజేషన్ విజయవంతం



( వరంగల్/పర్వతగిరి) జూలై 20, ప్రజాకలం ప్రతినిధి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోయినపల్లి మురళీధర్ రావుకు చెందిన 2 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ సింక్రనైజేషన్ ప్రక్రియ సోమవారం సాయంత్రం విజయవంతంగా పూర్తయింది. ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, వరంగల్ ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆనంద్ లు ఈ గ్రిడ్ సింక్రనైజేషన్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడంతో ప్లాంట్ నుండి గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ప్రారంభమైందని పర్వతగిరి ఆపరేషన్ ఏడీఈ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాంట్ ప్రారంభం పట్ల అధికారులు, నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈలు దానయ్య, హర్జా నాయక్, ఎనుగల్లు ఏఈ శివకుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇబ్రహీం నియామకం



(షాద్నగర్ జులై 20 ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎండి. ఇబ్రహీం పార్టీ అధిష్టానానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు (టి.పి.సి.సి. )అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ కు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా ఎండి. ఇబ్రహీం మాట్లాడుతూ.. తనకు ఈ పదవి దక్కడానికి సహకరించిన స్థానిక షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న జిల్లా, నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ?

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు, పర్వతగిరి సర్పంచ్.

( వరంగల్/ పర్వతగిరి) జూలై 20, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండల



కేంద్రనికి చెందిన భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు రావుల రాజు తల్లి రావుల సోమక్క దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని సోమక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కుసం రామచందర్, జిల్లా కార్యదర్శి బొట్ల మహేంద్ర, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కందికట్ల అనిల్, నరెడ్ల సంతోష్, రచ్చ రాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా 'ఆల్బెండజోల్ టాబ్లెట్ మోపప్ డే' కార్యక్రమం

**డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మాత్రల పంపిణీ**

**వైద్య సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్కూల్, అంగన్‌వాడీ టీచర్లు**

మరిపెడ ప్రజాకలం న్యూస్ 20

మారిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మరియు యువతకు ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ 'మోపప్ డే' కార్యక్రమం ఈరోజు విజయవంతంగా నిర్వహించబడింది అని మరిపెడ మండలం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు ఆయన నేతృత్వంలో ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా వివిధ కారణాల వల్ల టాబ్లెట్ వేసుకోలేక మిగిలిపోయిన పిల్లలందరికీ ఈరోజు పూర్తి స్థాయిలో మాత్రలను అందజేశాము అన్నారు అదేవిధంగా మారిపెడ గ్రాఎజ పరిధిలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మా సిబ్బంది



స్వయంగా వెళ్లి ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగింది అన్నారు పిల్లల్లో నులిపురుగుల నివారణ, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు మరియు రక్తహీనత (ఊఅవఎఋ) నిర్మూలించడానికి ఈ మాత్రలు ఎంతో దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్, హెల్త్ సూపర్‌వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది ఝాన్సీ, అఖిల, సతీష్, ఉపేంద్ర, ఏఎన్ఎం లు అనిత, సౌజన్య, సరిత, ఆశా ఆరోగ్య కార్యకర్త లు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

## మద్దెల బండ పంచాయతీ భవనం మోక్షమెన్నడో?

**పంచాయతీ భవనం సగం కట్టి వదిలేశారు... సేవ లేక ప్రజలు విలవిల**

**ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు, సిబ్బంది**



ప్రజా కలం జూలై 20 (గద్వాల ప్రతినిధి) పంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కాకపోవడంతో అసంపూర్తిగా దర్శనమిస్తుంది. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యం కారణంగా పంచాయతీ భవనం పదేళ్లయినా పూర్తి కావడం లేదు, నిధులు సరిపోవడం లేదనే సాకుతో నిర్మాణం ను మధ్యలోనే వదిలేసినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పండించుకోవడం లేదు. అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనం మోక్షమేన్నడు లభిస్తుందో నని మద్దెల బండ గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది ఎదురుచూస్తున్నారు. గ్రామస్తుల దశాబ్దాల కళ నెరవేరుతుందని ఆశపడితే, పాలకుల నిర్లక్ష్యం ఆ ఆశలపై నీళ్లు చల్లింది. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని మద్దెల బండ గ్రామపంచాయతీకి సొంత భవనం లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎన్ఆర్ఇజిఎస్ నుంచి 2016 సంవత్సరంలో 8 లక్షలు నిధులు విడుదలయ్యాయి. దీనికి తోడు ఎంతో హడావుడిగా ప్రారంభించిన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజాధనం వృధా కావడమే కాక, ప్రజలకు కష్టాలు రెట్టింపు అయ్యాయి. సొంత భవనం అందుబాటులోకి రాకపోవడంతో, మద్దెల బండ పంచాయతీ పాలన ఇప్పటికీ తాత్కాలిక ఇరుకైన గదిలోనే సాగుతోంది. స్థలం సరిపోక రికార్డుల భద్రత గాల్లో దీపంగా మారింది. డిజిటల్ సేవలు సరిగా అందడం లేదు. వర్షాకాలంలో ప్రజలు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇళ్ల పన్నుల రసీదులు, వివిధ ప్రభుత్వ పథకాల దరఖాస్తుల కోసం వచ్చి, నిలబడ్డాను కూడా చోటు లేక తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు.

**ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి..**

భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన నిధుల కొరత సాకుతో కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, నిధులు విడుదల చేసి ఈ నిలిచిపోయిన మద్దెల బండ గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు కోరారు.

## ప్రజావాణి పిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**డి.ఆర్.ఓ ఏ.నిర్మల - ప్రజావానికి 116 ఫిర్యాదుల స్వీకరణ**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 20:

ప్రజావాణిలో అర్జిదారుల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ.నిర్మల అధికారులకు ఆదేశించారు. సోమవారం ఎన్ .ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.నిర్మలా అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు.

ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు ఆమె భరోసా ఇచ్చారు. ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం,




రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 116 వినతులను అధికారులు స్వీకరించారు.

## పంట మార్పిడికి రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి

**- మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ**

**- ప్రజలకు సాగు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 20 :

పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా సీజనల్ పరిస్థితులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపైన సమీక్ష సమావేశం పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలో సీజనల్ పరిస్థితులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై గౌరవ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ ఔ టెక్నాలజీ శాఖ మంత్రి లిశ్రీ దామోదర రాజనర్సింహ లి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో (జుశ్రీ చీఅశీ) ప్రభావం కారణంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు దేశవ్యాప్తంగా సుమారు 12 రాష్ట్రాలలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. మన తెలంగాణా రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకూడా నష్టపోకుండా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని అన్నారు . అందుకే రైతులు పంట మార్పిడికి ప్రాధాన్యం ఇవ్వాలని, వర్షాధారిత పండించే పంటలు కాకుండా వేరే ఏవైనా పంటలు వేయాలని రైతులకు సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ తగు సూచనలు సలహాలు ఇచ్చి, ఏ పంటలు వేస్తే లాభాలు వస్తాయో వాటిని సూచించాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవడం ద్వారా దిగుబడులను పెంచుకోవచ్చని, ఆర్థికంగా కూడా రైతులు నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి మాట్లాడుతూ జిల్లాలో సాగు , తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లా రైతులు వ్యవసాయం పైన అధికశాతం ఆధారపడినవారు కాబట్టి, వారికి అధికారులు అందుబాటులో ఉంటూ తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. రైతులకు విద్యుత్తు నిరంతరాయంగా అందేవిధంగా చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ రైతుల, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని ఆయన అన్నారు. కురిసిన ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టుకునే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ జల సిరి గోడ పత్రికను ఆవిష్కరించారు.

## వర్ధన్నపేట డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల నియామకం

**- గణితం, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఖాళీలు**

**- బుధవారం సాయంత్రం 4.30 గంటలలోపు దరఖాస్తుల స్వీకరణ**

జూలై 20 ప్రజకాలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)



వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో గెస్ట్ లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోశయ్య తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉంటే అర్హత కల్పించనున్నట్లు వెల్లడించారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో బుధవారం సాయంత్రం 4.30 గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఇంటర్వ్యూ తేదీలను అనంతరం ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోశయ్య తెలిపారు.

## కోమాండ్ల మల్లారెడ్డి చిత్రపటానికి ఈగ మల్లేశం ఘన నివాళి

**-మాజీ వైస్ చైర్మన్ ఎలేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పు**

**-కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి -ధైర్యంగా ఉండాలని సూచన**



జులై 20 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి కుటుంబాన్ని కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం సోమవారం పరామర్శించారు. ఇటీవల వారి కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన నేపథ్యంలో ఎలేందర్ రెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దివంగత కోమాండ్ల మల్లారెడ్డి చిత్రపటానికి ఈగ మల్లేశం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఎలేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, అందరూ కుటుంబానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సిలివేరు కుమారస్వామి, కోమాండ్ల వెంకట్ రెడ్డి, కరిమిళ్ల వెంకటేశ్వర్ రావు, కోమాండ్ల సాయి రెడ్డి, పెద్దూరి రాజకుమార్, కుడికందుల సంపత్, బక్కతట్ల రాజు, పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల నాయకులు



( వరంగల్/ పర్వతగిరి ) జూలై 20, ప్రజాకలం ప్రతినిధి

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన తుంగ వెంకట్రాములు, మృతి చెందగా సోమవారం మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, వార్డు సభ్యులు తుంగ రాజు, కొప్పు రాజు, బొట్ల వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, నాయకులు బోట్ల మధు, చింతపట్ల సునీల్ రావు, ఎం.డి శంశోద్దీన్, బందారపు రంజిత్, తుంగ వీరస్వామి, జంగ సురేష్, చిదురు వెంకన్న, జిపిఓ పబ్బ శంకర్, లు పరామర్శించి పార్థివదేహానికీ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## కుత్బుల్లాపూర్ శివాలయ నగర్‌లో ఇళ్ల కూల్చివేత తాత్కాలికంగా నిలిపివేత

మేడ్చల్ జూలై 20 (ప్రజా కలం న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సాయిబాబా నగర్ డివిజన్‌లోని శివాలయ నగర్, సర్వే నంబర్ 49లో నివసిస్తున్న నిరుపేదల ఇళ్లను రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తున్నారన్న సమాచారంతో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు ఈ సందర్భంగా కూల్చివేత పనులు చేపడుతున్న స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ మరియు ఇతర రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో ఆయన మాట్లాడి, నిర్మాణాల కూల్చివేతను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ మనో చౌదరితో మాట్లాడి బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రెవెన్యూ అధికారులు కూల్చివేత చర్యలను తాత్కాలికంగా నిలిపివేసి వెనుదిరిగారు. అనంతరం బస్తీవాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు తమ సమస్యపై స్పందించి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు



## గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా: సర్పంచ్ నిర్మలా బాయి



తానూర్, జులై 20(ప్రజా కలం):మండలంలోని కోలూర్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాదవ్ నిర్మలా బాయి – గణేష్ అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు,ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపై విస్తృతంగా చర్చించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మలా బాయి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు, ఇప్పటికే గ్రామంలో సీసీ రోడ్లతో పాటు మురుగునీటి కాల్వల (డ్రైనేజీల) నిర్మాణాలు చేపట్టామని తెలిపారు, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని మరిన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు,? ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాదవ్ దినేష్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఏఈఓ గణేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉమిత్యాల గ్రామంలో కోతుల బెడద



ప్రజా కలం జూలై 20 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కే.టి.దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామంలో గత 5 సంవత్సరాల నుండి కోతుల బెడద కొనసాగుతూనే ఉన్నది. ఇళ్లలోకి వెళ్లి సంచారం చేస్తున్నాయి అలాగే గ్రామంలో వృద్ధులు చిన్న పిల్లలను భయ భ్రాంతులకు గురి చేస్తున్న విషయం తెలిసిందే, సోమవారం ఉమిత్యాల గ్రామంలో రంగన్న ఇంటి దగ్గర వేప చెట్టు కింద ముగ్గురు మహిళలు కూర్చొని ఉండగా 10 కోతులు ఆ చెట్టు పై ఎగరడం దుంకడం వేప చెట్టు కొమ్మ విరిగి మహిళల మీద పడింది. ఆ ముగ్గురి( రంగమ్మ, గోవిందమ్మ, లాలేమ్మ )మహిళలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. జులై 10 వ తారీకు గద్వాల ఎమ్మెల్యే నిర్వహించిన దయల్ యువర్ గద్వాల ఎమ్మెల్యే ప్రోగ్రాంలో ఉమిత్యాల గ్రామస్తులు కోతుల కు సంబంధం చిన విషయాన్ని కూడా విన్నవించారు ఎమ్మెల్యే స్పందించి పది రోజుల్లోనే కోతుల బెడద లేకుండా చూస్తాం అని చెప్పడం జరిగింది. ఎమ్మెల్యే చెప్పి పది రోజులు కూడా కాలేదు మళ్లీ కోతులు యధావిధిగా గ్రామంలో సంకరిస్తున్నాయి. ముందస్తు జాగ్రత్తలు కోతుల నుండి మాకు రక్షణ కల్పించండి అని సంబంధిత అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

### - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్, జులై 20(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు రావటంతో హర్షం వ్యక్తం చేసిన తల్లాడ ముస్లిం సోదరులు



తల్లాడ జులై 20 (ప్రజా కలం న్యూస్ ): ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వర్షాలు ఆశాజనకంగా లేవు. ఈ నేపథ్యంలో వర్షాలు కురవాలని తల్లాడ ముస్లింలు స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వారు పూజలు చేసిన మరుసటి రోజే వర్షాలు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ముఖం చాటేసిన వరునుడు సోమవారం మధ్యాహ్నాం నుండి భారీగా మండల వ్యాప్తంగా వర్షం రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అదేవిధంగా పీర్ల సావిడి వద్ద ముజావర్ షేక్ ఈసూబ్ 51 కొబ్బరికాయల కొట్టి వర్షాలు రావాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వర్షాలు రావడంతో వారితో పాటు రైతులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ పంట పొలాల్లో నిమగ్నం అవుతున్నారు.

## రాష్ట్ర వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లును అభినందించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

### భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష

తల్లాడ జులై 20 (ప్రజా కలం న్యూస్ ): టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నారపోగు వెంకటేశ్వర్లు నియామకం కావడం పట్ల రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభినందించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా మంత్రి



ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పదవికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు ఆప్యాయంగా పలకరించుకొని పలు విషయాలు మాట్లాడుకున్నారు. మంత్రి పొంగులేటికి వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### నీట్ పేపర్ లీకేజ్ బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యాశాఖ మంత్రి

## ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలి

### - సిపిఎం డిమాండ్ - మహాత్మా గాంధీ విగ్రహం ముందు సిపిఐఎం నిరసన

నిర్మల్ జూలై 20 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) సోను వాంగ్ చుక్ నిరాహార దీక్షను భగ్నం చేసిన దానిని నిరసిస్తూ నీట్ ఎగ్జాం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి నిర్వహించాలని నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్క్ లో మహాత్మా గాంధీ విగ్రహం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ ఆధ్వర్యంలో నిరసన తెలపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగుల నరస గౌడ్ ,ఎండి రియాసత్ ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాకేష్, శంకర్ లింగం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు .కేంద్ర నరేంద్ర మోడీ సర్కార్ విద్యార్థుల జీవత జీవితాలతో చెలగాటమాడుతుంది . విద్యార్థుల ఉసురు పోసుకుంటుంది. దేశంలో అనేక మంది విద్యార్థులు నీట్ ఎగ్జాం లీక్ కావడంతో ఆత్మహత్యలు చేసుకున్నారు .దీనిని నిరసిస్తూ కేంద్ర జాతీయ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ శాస్త్రవేత్త నోబెల్ అవార్డు గ్రహీత సోను వాంగ్ చుక్ 20 రోజుల నిరాహార చేశారు.



కేంద్ర సర్కార్ దీక్షను భగ్నం చేసింది. సమస్యను పరిష్కరించకుండా సమస్యను సృష్టిస్తున్న సమస్యకు బాధ్యత వహించాల్సిన విద్యా శాఖ మంత్రిని తొలగించకుండా పోరాడే హక్కును కాల రాసింది. బిజెపి సర్కార్ అనుసరించే ప్రజా వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. అందులో భాగంగా నిర్మల్ లో మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపడం జరిగింది. వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయించాలని నీట్ ఎగ్జాం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మల్హర్, జూలై 20 ప్రజాకలం ప్రతినిధి : మండలంలోని ఆడువాలపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన తేనెమైన రాజయ్య దశదినకర్మ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య , మాజీ ఎంపీపీ మలహర్ రావు, మాజీ సర్పంచ్ రాజు నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిచర్ల ప్రజల అధరాభిమనం మరువలేనివి

### - జెఎల్ఎం మహేందర్‌రావు

మల్హర్ , జూలై 20 ప్రజాకలం ప్రతినిధి : గత ఐదేళ్లుగా తాడిచర్ల గ్రామ ప్రజలు నాపై చూపిన ఆదరణ, ప్రేమాభిమానాలు నా గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని జెఎల్ఎం మహేందర్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వ బదిలీలపై ఆయన ఇక్కడి నుంచి భూపాలపల్లికి బదిలీ పై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడిచర్లలో తన ఐదేళ్ల విధి నిర్వహణలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని పెద్దలు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువత, మరియు విద్యుత్ వినియోగదారులు తనకు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఐదేళ్ల కాలంలో విధి నిర్వహణలో ఏవైనా చిన్నపాటి పొరపాట్లు జరిగి ఉంటే..



పెద్ద మనసుతో మన్నించాలని ఆయన కోరారు. తాడిచర్ల ప్రజలు తనపై చూపిన మమకారం ఎప్పటికీ గుర్తుంటుందని మహేందర్‌రావు పేర్కొన్నారు.

## ఎల్‌నినో సవాల్‌ను క్షేత్రస్థాయి వాస్తవాలతోనే ఎదుర్కోవాలి

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల.
### - వరి సాగుకు దూరంగా ఉండాలని రైతులకు సూచన
### - త్రాగునీటికి అత్యున్నత ప్రాధాన్యం, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి



ఖమ్మం, జూలై 20 ( ప్రజా కలం న్యూస్ )

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను శాస్త్రీయ అంచనాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు, శాఖల సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కోవాలని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లాపై సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.జూలై 15 నాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 35 శాతం వర్షపాతం లోటు నమోదైందని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలను సాగు చేయవద్దని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రతి రైతుకు వర్షపాతం లోటు, నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై స్పష్టమైన సమాచారం చేరేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
గత ఏడాది, ప్రస్తుత ఏడాది నీటి లభ్యతపై సమగ్ర నివేదిక రూపొందించి రైతులు, మీడియా, క్షేత్రస్థాయి అధికారులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు వినియోగించే అవకాశాలపై వెంటనే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ ఖరీఫ్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి, అలాగే పాలేరు ఆయకట్టుకు సాగునీరు వచ్చే పరిస్థితి లేదని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రైతులు నీటి లభ్యతను బట్టి మాత్రమే పంటలను ఎంపిక చేసుకోవాలని, పెసర, మినుములు, కందులు, అలసంద, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని మంత్రి పేర్కొన్నారు. రైతు వేదికల ద్వారా గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను రైతులకు వివరించాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రతి మండలానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, కంట్రోల్ రూమ్‌ల ద్వారా వర్షపాతం, నీటి లభ్యత, విద్యుత్, పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, జూలై 31లోగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి ప్రాంతంలో వరి సాగు అధికంగా జరుగుతున్నందున అక్కడ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అదనంగా 8 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు, మరో 5 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల విస్తరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు వెల్లడించారు.సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలిసి ఎల్‌నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

ప్రజా కలం జూలై 20 (గజ్వాల ప్రతినిధి)
జిల్లాలోని రైతుల నుంచి యాసంగి కాలానికి సంబంధించి మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించగా, కొంతమంది రైతుల అకౌంటు నెంబర్లు తప్పులుగా ఉండడం వలన సకాలంలో వారి ఖాతాల్లో జమ కాని రూ.56 లక్షల డబ్బులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వారంలో జమ చేయడం జరుగుతుందని మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో 2025-26 యాసంగి కాలంలో రైతులు పండించిన మొక్కజొన్నను మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సహకారంతో ఆయా మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సేకరించమన్నారు. మొత్తం 9845 మంది రైతుల నుంచి 599185 క్వింటాళ్ల మొక్కజొన్నను కొనుగోలు చేయగా, దీనికి సంబంధించిన రూ.143 కోట్లు వారి ఖాతాల్లో ఇప్పటివరకు జమ చేసామన్నారు. అకౌంట్ నెంబర్ తప్పులుగా ఉన్న మిగిలిన రైతులకు మాత్రమే ఈ వారంలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## నమస్తే కూసుమంచి కార్యక్రమానికి ఏసీపీ బీ. తిరుపతి రెడ్డిని ఆహ్వానించిన గుండా ఉపేందర్ రెడ్డి




పాలేరు జులై 20(ప్రజా కలం న్యూస్ )

నమస్తే కూసుమంచి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ సహాయ పోలీసు కమిషనర్ (ఏసీపీ) బీ. తిరుపతి రెడ్డిని సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నమస్తే కూసుమంచి కార్యక్రమం లక్ష్యాలు, చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. అలాగే త్వరలో కూసుమంచి గ్రామ పంచాయతీ పరిధిలో పేద ప్రజల కోసం నిర్వహించనున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం గురించి తెలియజేశారు.
ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన పేద ప్రజలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించనున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏసీపీ బీ. తిరుపతి రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతుగా ఏసీపీ బీ. తిరుపతి రెడ్డికి ఒక చిన్న మొక్కను అందజేసి హరితహారం సందేశాన్ని చాటారు.

## సైడ్ డ్రైనేజీ కాలువ మరమత్తులను పరిశీలించిన మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్



మరిపెడ ప్రజా కలం న్యూస్ జూలై 20 మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఐదవ వార్డులో గత కొంతకాలంగా చెట్లు పెరిగి చెత్తాచెదారం ఉండడం వలన మురుగు నీరు పోవడానికి ఇబ్బందికరంగా మారింది స్థానిక వార్డు సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఐదవ వార్డు లో ఉన్నటువంటి ఆ సమస్యను వెంటనే గుర్తించి జెసిబి సహాయంతో చేట్లను తొలగించి మురికి నీరు పోవడానికి కాలువ మరమ్మతులు చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ రవి ప్రజలు పాల్గొన్నారు

## విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపరచాలి

### -బాసర ఎంఈఓ జి. మైసాజీ



నిర్మల్,జులై 20(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో బాసర మండలంలోని ప్రాథమిక పాఠశాలల సేవలో ఉన్న ఉపాధ్యాయులకు మూడు రోజుల సమగ్ర శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి. మైసాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న ఆధునిక బోధనా పద్ధతులను తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎం. నర్సారెడ్డి కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరించగా, వనరుల వ్యక్తులుగా ఎ. సుధాకర్, టి. గంగాదాస్, శ్రీధర్, వి. శంకర్ శిక్షణ అందిస్తున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణలో ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారు.

## స్వర్ణావధానంలో ఘనంగా సత్కరించబడ్డ డాక్టర్ బి. వెంకట్

నిర్మల్, జులై 20 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): హైదరాబాద్‌లో జరిగిన అక్షరకౌముది స్వర్ణావధాన వేడుకల్లో నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి డాక్టర్ బి. వెంకట్ 'స్వర్ణావధాన పృచ్ఛక సన్మానాన్ని' అందుకున్నారు, తెలంగాణ సాహిత్య అకాడమీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్




హాల్‌లో జరిగింది, ప్రముఖుల సమక్షంలో వెంకట్ ఈ గౌరవాన్ని స్వీకరించారు, ఈ సందర్భంగా దత్తపది ప్రక్రియలో వరుణదేవుడు, విశ్వశాంతి, అన్నదాతల కష్టాలపై వెంకట్ సంధించిన ప్రశ్నలకు అవధాని అద్భుతమైన పద్యాలతో సమాధానమిచ్చారు. సినీ నటులు బాబుమోహన్, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఘనత సాధించిన వెంకట్‌ను పలువురు కవులు, కళాకారులు అభినందించారు.

# రూ.4 కోట్ల యాదవ కళ్యాణ మండపం సిద్ధం

## -ఆగస్టు 19న రూ.4 కోట్ల యాదవ సంఘం కళ్యాణ మండపం ప్రారంభం..

పటాన్‌చెరు, జులై 20 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు ప్రజలకు మరో ఆధునిక సదుపాయం అందుబాటులోకి రానుంది. గోకుల్‌నగర్‌లో సుమారు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన



యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని ఆగస్టు 19న ప్రారంభించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రకటించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వేదిక అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ మండపాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సోమవారం గోకుల్‌నగర్‌లోని నూతన కళ్యాణ మండపాన్ని మాజీ ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం ప్రతినిధులు, బల్దియా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, ఆధునిక హంగులు, పూర్తి సౌకర్యాలతో యాదవ సంఘం కోసం ఈ కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు చెప్పారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఆగస్టు 19న ప్రారంభోత్సవం నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ఉప ఇంజినీర్ కృష్ణవేణి, యాదవ సంఘం అధ్యక్షుడు దేవయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు..

# మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, జులై 20,(ప్రజా కలం)

బిజెపి అగ్రనేత మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ని బిజెపి రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ప్రక్రియలో ప్రతి ఓటర్ భాగస్వాములు అయ్యే విధంగా ప్రతి సమాజ సేవకులు చురుకుగా పాల్గొని నిజమైన దేశ పౌరులు అందరూ ఓటర్లు గా నమోదు అయ్యే విధంగా చూడాలని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి తో కోరారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం దేశ ప్రజలకు , అన్ని రాజకీయ పార్టీలకు మంచిదే అన్నారు. ఇది దేశానికి ఎంతో క్షేమ దాయకం అన్నారు.



# మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## మహేశ్వరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంగి రమేశ్

మహేశ్వరం, జులై 20,(ప్రజా కలం)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహేశ్వరంలో 2026--27 విద్యా సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ తెలిపారు. కళాశాలలో కామర్స్--1, కంప్యూటర్ సైన్స్ ఁ అప్లికేషన్స్--2, ఫిజిక్స్ --1, తెలుగు--1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీలో కనీసం 55%, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50% మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీహెచ్.డి./నెట్/స్లెట్/సెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామని, పై విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అందుబాటులో లేని



పక్షంలో సంబధిత సబ్జక్టులో పీజీ కలిగిన వారిని పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులకు (సర్వీస్ సర్టిఫికేట్ సమర్పించినట్లయితే) వెయిటేజ్ ఉంటుందని వివరించారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాల ప్రతులతో కూడిన దరఖాస్తులను జూలై 22 సాయంత్రం 5 గంటలలోపు మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో సమర్పించాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ తెలిపారు. ఎంపిక ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్వహించబడుతుందని తెలిపారు.

# మిస్టర్ కేసీఆర్ కేటీఆర్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?”

## -బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలి

## -ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, జులై 20,(ప్రజా కలం)

మిస్టర్ కేసీఆర్ కేటీఆర్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?”అని ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు, పదేళ్ల పాటు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ తన పాలనలో చేసిన హామీలు, తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ అనేక మంది యువత ప్రాణాలు కోల్పోయారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకులు, నియామకాల జాప్యం, నిరుద్యోగ సమస్యలపై మీ ప్రభుత్వం ఎందుకు విఫలమైంది ఆ యువత కుటుంబాలకు మీ సమాధానం ఏమిటి అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో వందలాది హామీలు ఇచ్చింది. ఆ హామీల్లో ఎన్ని పూర్తిగా అమలు చేశారో శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం కేసీఆర్



కి ఉందా? అన్నారు.”దళితుడినే తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని చేస్తా” అని రాష్ట్రం మొత్తం వినేలా హామీ ఇచ్చారు. ఆ మాట ఏమైంది? ఆ హామీ ఎందుకు అమలు కాలేదు? దళిత సమాజానికి మీ సమాధానం ఏమిటి? నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి, లక్షలాది మంది యువతను నమ్మించారు. ఒక్కో నిరుద్యోగికి ఇవ్వాల్సిన భృతి ఎందుకు ఇవ్వలేదు? ఆ హామీ కేవలం ఎన్నికల కోసమేనా? ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పారు. ఎంతమందికి ఇచ్చారు? ఎన్ని కుటుంబాలకు ఆ హామీ నెరవేరింది? శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ఉందా?””డబ్బా ఇళ్లు వద్దు... డబుల్ బెడ్‌రూమ్ ముద్దు’ అని ప్రజలతో చప్పట్లు కొట్టించుకున్నారు. కానీ పదేళ్ల తర్వాత కూడా పేదవాడి కల కలగానే మిగిలింది. కేసీఆర్ గారూ... మీ హామీ ప్రకారం ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇచ్చారా? లేక ఆ నినాదం కూడా ఎన్నికలకే పరిమితమైందా?””కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య” అని గొప్పగా ప్రకటించారు. తెలంగాణలో ప్రతి పేద విద్యార్థికి ఆ హామీ పూర్తిగా అమలైందా? లేక అది కూడా మరో ఎన్నికల నినాదంగానే మిగిలిపోయిందా? ఇవన్నీ పక్కనబెట్టి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణను లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టింది ఎవరు? ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టి అప్పులు తెచ్చింది ఎవరు? ఈరోజు ఆర్థిక క్రమశిక్షణ గురించి మాట్లాడే ముందు, మీ పాలనలో చేసిన ప్రతి అప్పుపై, ప్రతి హామీపై, ప్రతి రూపాయి ఖర్చుపై ప్రజలకు లెక్క చెప్పాలని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు. ఎవరు హామీలు ఇచ్చి నిలబెట్టుకున్నారో, ఎవరు హామీలు ఇచ్చి మర్చిపోయారో వారికి బాగా తెలుసన్నారు. ముందు మీ పదేళ్ల పాలనకు జవాబు చెప్పండి ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించండి అన్నారు.”మిస్టర్ కేసీఆర్..., మిస్టర్ కేటీఆర్... తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన తీర్పును ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నట్లు మీ వ్యాఖ్యలు కనిపిస్తున్నాయి. అందుకే ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన చోట, వాస్తవాలను పక్కనబెట్టి నిరాధార విమర్శలకే పరిమితమవుతున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అధికారాన్ని కోల్పోయిన బాధతో కాకుండా, ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పండి” అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల తీర్పే అంతిమ తీర్పు. ప్రజలను మోసం చేసిన రాజకీయాలకు మళ్లీ అవకాశం ఉండదని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గుర్రం లింగా రెడ్డి, సత్యనారాయణ రావు, ఆర్ల నరసింహ, గుర్రం నరసింహారెడ్డి, పూల్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలతో ఎల్-నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొందాం

## -ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి -రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

సంగారెడ్డి, ప్రతినిధి జూలై 20( ప్రజా కలం):

ఎల్-నినో ప్రభావం కారణంగా తలెత్తే ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి,మెదక్ జిల్లాలలో ఎల్-నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మెదక్, సంగారెడ్డి జిల్లాల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలు, ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు, జిల్లాల వారీ అమలు తీరుపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, నర్సాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్-నినో ఒక సహజ ప్రకృతి విపత్తు అని, దీని ప్రభావాన్ని అర్థం చేసుకొని నష్టాన్ని వీలైనంత తగ్గించే దిశగా ముందస్తు ప్రణాళికతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. లోటు వర్షపాతం, నీటి కొరత,

### మెదక్, సంగారెడ్డి జిల్లాల ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సమీక్ష




పంటలపై ప్రతికూల ప్రభావం వంటి పరిస్థితులను ముందుగానే అంచనా వేసి శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమైన నీటితో నాలుగు ఎకరాల ఆయిల్‌పామ్ లేదా ఎనిమిది ఎకరాల కంది పంట సాగు చేయవచ్చని పేర్కొన్నారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు, అంతర్ పంటల సాగుపై దృష్టి సారించేలా అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు వీడియో రీల్స్, నాటక ప్రదర్శనలు, కళాజాతాలు, అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించాలని సూచించారు.

జిల్లాలలో పలుచోట్ల కోతుల బెడద ఉన్నందున దానిని నివారించే చర్యలు చేపడితే రైతులు పంటల మార్పిడి వైపు మరింతగా మొగ్గు చూపే అవకాశం ఉంటుందని అన్నారు. ఎల్-నినో ప్రభావం తీవ్రత పెరిగితే భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున నీటి వృథాను అరికట్టడంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. బోర్‌వెల్‌ల రీచార్జ్, వర్షపు నీటి సంరక్షణ, నీటి వినియోగంలో పొదుపు వంటి చర్యలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు మేత కొరత ఏర్పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అలాగే ఆరోగ్య శాఖ సీజనల్ వ్యాధుల నివారణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి, ఎ. వాణి ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్-నినోను ముందస్తుగా అంచనా వేసి ప్రభుత్వం ప్రతి శాఖను సమాయత్తం చేస్తోందన్నారు.

అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే ఈ ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం మంత్రి “జలసిరి” ప్రచార పోస్టర్లను, జిల్లా కంటింజెన్సీ ప్లాన్ ను ఆవిష్కరించారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్షపాత పరిస్థితులు, పంటల సాగు, భూగర్భ జలాల స్థితి, జలవనరులలో నీటి లభ్యత, విద్యుత్, తాగు నీటి సరఫరా, ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఎ. వాణి ప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సంజీవరెడ్డి, మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, మెదక్, సంగారెడ్డి జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఆత్మ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టు రహదారికి తాత్కాలిక మరమ్మతులు..

## ఆర్అండ్‌బీ అధికారులకు రాంరెడ్డి కృతజ్ఞతలు..





దుబ్బాక ప్రజాకలం జూలై 20.: తొగుట--సిద్దిపేట ప్రధాన రహదారిలో మెట్టు వద్ద దెబ్బతిన్న రహదారికి ఆర్అండ్‌బీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా స్పందించిన అధికారులకు బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వర్షాల కారణంగా రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటీవల ఓ లారీ కూడా గుంతలో చిక్కుకుని దెబ్బతిన్న ఘటన చోటుచేసుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఆర్అండ్‌బీ డీఈ వెంకటేష్ తో మాట్లాడి 24 గంటల్లో మరమ్మతులు చేపట్టాలని, లేకుంటే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు సోమవారం జేసీబీ సహాయంతో కంకర, డస్ట్ వేసి రహదారిని తాత్కాలికంగా మరమ్మతు చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ, తాత్కాలిక మరమ్మతులతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని, ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించేలా మెట్టు రహదారిని పూర్తి స్థాయిలో బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# స్కూల్లో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి మెడిసిన్ పంపిణీ చేసిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, జులై 20,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఆశా వర్కర్ మమతతో కలిసి ప్రైమరీ స్కూల్లో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మెడిసిన్ పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రైమరీ స్కూల్ ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు చాలా తక్కువగా ఉన్నారని పెంచే విధంగా ఉపాధ్యాయులు ప్రయత్నించాలని అన్నారు. బాత్రూమ్స్ వాటర్ కిచెన్ సరిగా లేదని తెలిపారు. దీనిపై స్పందించి దీనికి సంబంధించిన డిపార్ట్మెంట్ తో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం పరిశీలించి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ వేణు, ఆశా వర్కర్ మమత, ఉపాధ్యాయులు, ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన సదస్సు

### గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్.

దుబ్బాక ప్రజాకలం జూలై 20.

రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని సోమవారం గ్రామసభ రూపంలో నిర్వహించారు. కార్యక్రమానికి రాయపోల్ మండల ప్రత్యేక అధికారి,



ఏడీఏ అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ శ్యామల మల్లేష్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం, పంటలపై ప్రభావం, నీటి సంరక్షణ, తేమ నిర్వహణ, పంటల రక్షణ చర్యలపై రైతులకు వివరించారు. వరికి బదులుగా జొన్న, సజ్జ, రాగులు, పచ్చకంకి మొక్కజొన్న, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశెనగ, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద ఫామ్‌పాండ్‌లకు 100 శాతం సబ్సిడీ ఉందని, వర్షపు నీటిని నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో పంటలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అలాగే బెట్ట పరిస్థితుల్లో పంటలను రక్షించేందుకు పొటాషియం నైట్రేట్ (13:0:45)ను లీటర్ నీటికి 2.5 గ్రాములు లేదా నానో యూరియాను లీటర్ నీటికి 2 మిల్లీలీటర్లు కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## గిన్నిస్ విజేతలకు జీఎంఆర్ సత్కారం

### -గిన్నిస్ రికార్డు హీరోలకు జీఎంఆర్ ఘన సత్కారం

పటాన్‌చెరు, జులై 20 (ప్రజా కలం) ప్రతినిధి

గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి పటాన్‌చెరు నియోజకవర్గానికి గుర్తింపు తీసుకొచ్చిన చిన్నారులను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అభినందించి సత్కరించారు. ఇటీవల గచ్చిబౌలి అంతర్గత క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కరాటే పోటీల్లో బీరంగూడకు చెందిన క్రేజీ క్రూ కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించారు.సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో చిన్నారులను అభినందించిన గూడెం మహిపాల్ రెడ్డి,విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. క్రమశిక్షణ,పట్టుదలతో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి,సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, మల్లేష్, శివా రెడ్డి,వెంకటేష్, మేరాజ్ ఖాన్,రామచందర్, రామకృష్ణ, క్రేజీ క్రూ కరాటే అకాడమీ నిర్వాహకుడు సంతోష్ రెడ్డి పాల్గొన్నారు..

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:20 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,అర్హతల మేరకు సత్వరంగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వచ్చే ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 150 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అనంతరం ఎల్‌నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రూపొందించిన "తెలంగాణ జల సిరి" గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య,ఎస్‌డీసీ సుదర్శన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వైద్యుల సేవలకు ప్రశంసలు

## యోగా, ఆరోగ్య అవగాహన సందేశం

- వైద్య సేవ, యోగా ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు
రోగులకు యోగా శిక్షణ అందించారు
- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్రకు ప్రాధాన్యతనిచ్చారు
; యోగాపై అవగాహన కల్పించారు
- ఆరోగ్యం, సేవ, యోగా సందేశంతో వైద్యుల దినోత్సవాన్ని జరుపుకున్నారు

హైదరాబాద్, జూలై 20 (ప్రజా కలం ప్రతినిధి)

ఆరోగ్యకరమైన భారతదేశ నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎల్లప్పుడూ సాటిలేనిది. ప్రజారోగ్యం, సంక్షేమం, అవగాహన కోసం వైద్యులు, ఆరోగ్య నిపుణులు చేసిన గణనీయమైన సేవలకు, అంకితభావంతో కూడిన కృషికి గౌరవం, కృతజ్ఞతలు, ప్రశంసలు తెలియజేశారు. నేటి కాలంలో, ఆరోగ్య సంరక్షణ కేవలం మందులకే పరిమితం కాదు; సమతుల్య జీవనశైలి, క్రమం తప్పని వ్యాయామం, యోగా మంచి ఆరోగ్యానికి కీలకమైన స్తంభాలుగా మారాయి. యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక సమతుల్యత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుంది. అందుకే వైద్య నిపుణులు ప్రజలను యోగా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తరచుగా ప్రోత్సహిస్తుంటారు. దేశవ్యాప్తంగా ఆరోగ్యం, యోగా ప్రాముఖ్యతను కూడా నొక్కిచెప్పారు. యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా, వివిధ ఆరోగ్య సమస్యలను నివారించుకోవచ్చని, వయసు పైబడుతున్నా ఆరోగ్యకరమైన, చురుకైన, శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చని నిపుణులు నొక్కి చెప్పారు. ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ఒక ప్రత్యేక యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒక అనుభవజ్ఞుడైన యోగా నిపుణుడిని ఆహ్వానించి, హాజరైన రోగులకు మరియు వారి కుటుంబాలకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు), మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేశారు. 'డాక్టర్స్ ఇన్ ఇండియా'



సందర్భంగా, వైద్యులందరి పట్ల గౌరవం మరియు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, వైద్యులు తమ జ్ఞానం, అంకితభావం మరియు సేవాభావంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. వారు కేవలం అనారోగ్యాలకు చికిత్స చేయడమే కాకుండా, ప్రజలు మెరుగైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడిపేందుకు మార్గనిర్దేశం చేస్తారు. వ్యాధులకు చికిత్స చేయడమే కాకుండా, ఆరోగ్య అవగాహనను పెంచడంలో, నివారణ ఆరోగ్య సంరక్షణ చర్యలను ప్రోత్సహించడంలో మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి ప్రజలను ప్రేరేపించడంలో వారి పాత్ర చాలా కీలకమైనది.

# ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పోచంపల్లి ఇక్కత్ సారీస్

### -చేనేతకు అండదండగా రాష్ట్ర ప్రభుత్వం వెన్నంటే ఎమ్మెల్యే కుంభం

### -పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడు భారత లవ కుమార్




భుదాన్ పోచంపల్లి జులై 20 (ప్రజా కలం )

ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన పోచంపల్లి ఇక్కత్ చీరలు అభివృద్ధి దశలో ముందుకెళ్లాలని దేశానికి వెన్నుముక్కగా అయినటువంటి ఒకవైపు రైతు,మరోవైపు నేతన్న దేశానికి రెండు కళ్ళు లాంటివిఅని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పోచంపల్లి నూతనంగా ఎన్నుకోబడిన పోచంపల్లి చేనేత సహకార సంఘం ని సోమవారం పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నుకోబడిన నూతన అధ్యక్షులు భారత లవకుమారుని, కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.

పోచంపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ జాతిపిత, ఉద్యమ ప్రముఖుడు పద్మశ్రీ ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, నేతన్న విగ్రహానికి ఆయన పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు భారత లవకుమార్, నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. పోచంపల్లి ప్రపంచ స్థాయిలో ఎదిగింది. పోచంపల్లి ప్రపంచ స్థాయిలో మరింతగా విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇటీవల జరిగిన ప్రపంచం మిస్ వరల్డ్ పోటీల్లో, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలతో నిర్వహించిన ఫ్యాషన్ షో రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. హైదరాబాదులో ప్రతి ఏడాది ప్రత్యేక చేనేత ఎగ్జిబిషన్ నిర్వహించేలా కృషి చేస్తామని తెలిపారు. పోచంపల్లి ఇక్కత్ కు ఆదరణకు నిదర్శనమని అన్నారు. చేనేత సహకార సంఘాలు మరింత బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా ఉంది వాటి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కట్టుబడి రుణమాఫీ తో పాటు త్రిఫ్ట్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రైతులకు, నేతనలకు రుణమాఫీ అమలు మరోసారి గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం అంజయ్య, గోవర్ధన్, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, బిజెపి రాష్ట్ర నాయకుడు కర్నాటి ధనంజయ, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, టై అండ్ డై అధ్యక్షుడు కర్నాటి బాలరాజ్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, పోచంపల్లి నూతన చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు సీత శ్రీశైలం కార్యదర్శి సూరపల్లి శ్రీనివాస్, కోశాధికారి కోడి బిక్షపతి,డైరెక్టర్లు కడవేరు చంద్రమౌళి, గంజి బసవలింగం, మహేశ్వరం నాగమణి, పాలాది జ్యోతి, వివిధ కార్మిక సంఘాలు అధ్యక్షులు పలువురు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### : సైబరాబాద్ కమిషనర్ సృజన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఫిర్యాదులు అందిన వెంటనే సమస్యలను పరిష్కరించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం వన్ వార్డు ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన IAS కొంపల్లి డివిజన్‌లోని చీజూ కాలనీ, నోబుల్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలను సందర్శించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, ఇతర పౌర సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా



విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా చీజూ కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యతో పాటు కాలనీలో నెలకొన్న ఇతర మౌలిక వసతుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కొంపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని కొంపల్లి మాజీ సర్పంచ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెమ్మి దేవేందర్, cmc కమిషనర్ సృజన ఐఎఎస్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించిన కమిషనర్ సంబంధిత శాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరీ ప్రశాంత్ గౌడ్ , కొంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధిరెడ్డి మోహన్ రెడ్డి , మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షుడు కావలి గోపాల్ ముదిరాజ్, అంజి ముదిరాజ్ , షేక్ ఇబ్రహీం, ఖదీర్, కావలి నవీన్ ముదిరాజ్, చీజూ నోబుల్ ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు సారికారెడ్డి, శశిధర్, నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నాణ్యతను పరిశీలించండి

### జోనల్ కమిషనర్ కు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల ఫిర్యాదు

ఉప్పల్ జూలై 20 (ప్రజా కలం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ సర్కిల్ రామంతాపూర్ ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ నుండి పాపయ్య మిర్చి బండి వరకు నూతనంగా సిసి రోడ్ నిర్మాణం చేపట్టి వారం రోజులు గడిచినప్పటికీ రోడ్డుపై మట్టితో కట్టలు కట్టి వాటర్ క్యూరింగ్ చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం



వహిస్తున్నాడని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్,ఒంపు లక్ష్మయ్య జోనల్ కమీషనర్ ను ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు వాటర్ తో క్యూరింగ్ చేయకపోవడంతో మన్నిక తగ్గి రోడ్డు త్వరగా పాడైపోయే ప్రమాదం ఉందని, కానీ కాంట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ తో నీటిని తీసుకొచ్చి రోడ్డుపై కుమ్మరించి వెళ్తున్నారని వాపోయారు. ఇంజనీరింగ్ అధికారులు సీరియస్ గా చెప్పినప్పటికీ కాంట్రాక్టర్ పద్ధతి మార్చోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రశ్నించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను బూతులు తిడుతూ నీ అంతు చూస్తామని బెదిరింపులకు దిగిన కాంట్రాక్టర్ పైకఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ నూ కోరినట్లు చెప్పారు.

## ప్రత్యేక చిన్నారులకు కార్పొరేట్ చేయూత

### -ప్రత్యేక చిన్నారులకు సేల్స్‌ఫోర్స్ చేయూత..

### అభివృద్ధి పనులకు శ్రీకారం..

పటాన్‌చెరు, జులై 20 (ప్రజా కలం) ప్రతినిధి

ప్రత్యేక అవసరాల చిన్నారుల విద్యాభివృద్ధికి సేల్స్‌ఫోర్స్, నిర్మాణ్ సంస్థలు మరోసారి చేయూతనందించాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని అభిలాష వృత్తి విద్యా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను పటాన్‌చెరు బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రెసిడెంట్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ నీలిమ, సేల్స్‌ఫోర్స్ ప్రతినిధులు సుదీప్ కంచర్ల, అభినేష్ బద్దం,చంద్ర సమల, స్వప్న,నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు నీరజ, నికి, సౌమ్యతో కలిసి ప్రత్యేక అవసరాల విద్యార్థులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు గతంలో బొంబాయి కాలనీ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కూడా సేల్స్‌ఫోర్స్ సహకరించిందని గుర్తు చేసిన ఆదర్శ్ రెడ్డి, సమాజ సేవలో ముందుంటున్న సేల్స్‌ఫోర్స్, నిర్మాణ్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తోంట అంజయ్య,దేవేంద్ర చారి,పాటి సత్యనారాయణ, నర్సింహ, బాల్ నర్సింగ్, సంపత్ గౌడ్, ఘౌస్, సరీత, రాణి యాదవ్, రాకేష్, జకీర్, నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రత్యామ్నాయ పంటలతోనే గట్టెక్కాలి

## - గతేడాదితో పోలిస్తే జిల్లాలో 59 శాతం మాత్రమే సాగు..
## - భూగర్భజలాలు క్షీణింపు.. తాగు, సాగు నీటిపై అప్రమత్తత..
## - సమీక్ష సమావేశంలో రైతులకు సుదర్శన్‌రెడ్డి సూచన..




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 20: నిజామాబాద్ సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,పైడి రాకేశ్ రెడ్డి,తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి,ఆశిష్ సంగ్వాన్,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యూ.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల,పోచారం, సింగీతం,కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి,తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ – సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు.ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి,ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు.రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు.ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు,పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు.కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని,వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి,సాగునీటి లభ్యత,ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,ఎల్ నినో పరిస్థితులు కొత్త కాకపోయినప్పటికీ, దాని ప్రభావం బారి నుండి రైతులను, ప్రజలను కాపాడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే 45 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉన్నందున ప్రతీకూల పరిస్తుతులను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు.ప్రస్తుత తరుణంలో పంటల వైవిధ్యం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హితవు పలికారు. పరిస్థితులకు అనుగుణంగా పంట విధానాలలో మార్పులు చేయాలని,వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, కూరగాయలు, ఆరుతడి పంటల సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇదివరకటి తరహాలో ఉమ్మడి జిల్లాలో చెరకు పంటను ప్రోత్సహించే దిశగా, ఎన్.సీ.ఎస్.ఎఫ్ ఇతర చక్కర పరిశ్రమల పునరుద్ధరణ విషయమై దృష్టిని కేంద్రీకరిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తుగానే అప్రమత్తమై ప్రత్యామ్నాయ కార్యాచరణను చేపడితే చాలా వరకు విపత్తు ద్వారా చేకూరే నష్టం నుండి బయటపడగల్గుతామని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ అమలుకై విస్తృత స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. వర్షాభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఆదర్శ రైతులు ఉన్నారని,ప్రతీకూల పరిస్థితులను ఎదుర్కోవడంలోనూ వారు సమర్థులేనని అన్నారు.ఇప్పటికే 72 శాతం విస్తీర్ణంలో పంటలు విత్తుకున్నారని, అయితే మిగితా 28 శాతం విస్తీర్ణంలో ఆరుతడి పంటలు వేయాలని హితవు పలికారు.ఈ మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించడమే కాకుండా,దానిని పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు సోక్ పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెద్ద ఎత్తున నిర్మించేలా చూడాలన్నారు.

నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశామని అన్నారు.పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతీకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యానవన పంటల సాగు వైపు దృష్టిని కేంద్రీకరిస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. కూరగాయలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ముందుకు రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ నీటి వసతి, సులభమైన యాజమాన్య పద్ధతులతో దీర్ఘకాలం పాటు అధిక మొత్తం ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర పంటలను సాగు చేసుకునే వెసులుబాటు ఉందని,ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీ అందిస్తోందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,టి.లక్ష్మీకాంత్ రావు,పైడి రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ,తమ నియోజకవర్గాల లో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు.రైతులకు ఫసల్ బీమా వర్తించేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి,నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగ రావు, వెక్టర్,ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత,ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్కొండ నియోజకవర్గంలో SIR ప్రక్రియను వేగవంతం చేయాలి

**: ముత్యాల సునీల్ కుమార్**

**మండల కేంద్రాల్లో విస్తృత పర్యటన**

**100 శాతం ఓటర్ల ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని ఆదేశం**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 20:

బాల్కొండ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు సంక్షిప్త సవరణ (SIR) నమోదు ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన నియోజకవర్గంలోని బాల్కొండ, భీంగల్, ముప్కాల్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్



మండల కేంద్రాలలో విస్తృతంగా పర్యటించి, SIR నమోదు మరియు ఎన్యూమరేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో ఆయన రివ్యూ సమావేశాలు నిర్వహించారు. బాల్కొండ మండలంలో బూత్‌ల వారీగా తిరుగుతూ, ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపని ఓటర్లను త్వరగా గుర్తించాలని సూచించారు. ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గల ఎన్యూమరేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, మండలంలో ఇంకా మిగిలిపోయిన ఒకటి రెండు శాతం ఓటర్ల నమోదును కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు.కమ్మర్‌పల్లి, భీంగల్, మోర్తాడ్ మండలాల్లో SIR నమోదు సరళిని పరిశీలిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బీఎల్ఓలు (బూత్ లెవల్ అధికారులు), పార్టీ బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) మరియు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. వంద శాతం ఓటర్ల ఎన్యూమరేషన్ పూర్తి చేసేంత వరకు ఎవరూ విశ్రమించవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇనాయత్ నగర్‌లో 14 సీసీ కెమెరాల ప్రారంభం: హెల్మెట్లు పంపిణీ చేసిన సర్పంచ్



నిజామాబాద్,ప్రజా కలం ప్రతినిధి జూలై 20: నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు కమ్మర్‌పల్లి పరిధిలోని ఇనాయత్ నగర్ గ్రామం మరియు గ్రామ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 14 సీసీటీవీ కెమెరాలను కమ్మర్‌పల్లి ఎస్సై సిహెచ్. సతీష్ సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.పోలీస్ శాఖ పిలుపునకు స్పందించి, గ్రామంలో భద్రతను పెంపొందించేందుకు ఇనాయత్ నగర్ గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిధులు సమకూర్చుకుని ఈ 14 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎస్సై సతీష్ గ్రామస్తులను అభినందించారు. రోడ్డు భద్రతపై అవగాహన – హెల్మెట్ల పంపిణీ:ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఇనాయత్ నగర్ గ్రామ సర్పంచ్ లలితా రాములు నాయక్ తమ సామాజిక బాధ్యతగా గ్రామానికి చెందిన 20 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు.సీసీ కెమెరాలు మూడో కన్ను – ఎస్సై సిహెచ్. సతీష్ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు తగ్గుముఖం పడతాయి. మూడో కన్నుగా పిలవబడే సీసీ కెమెరాలు నిరంతరం నిఘా ఉంచడం ద్వారా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చు. అలాగే శాంతిభద్రతలతో పాటు రోడ్డు భద్రత కూడా అంతే ముఖ్యమని, సర్పంచ్ గ్రామస్తుల రక్షణ కోసం హెల్మెట్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయం'' అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మకిలి అనిల్, గ్రామ సెక్రెటరీ అజయ్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ భూములను స్వాధీనం చేసుకోండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

హైకోర్టు ఆదేశాల ప్రకారం జగతగిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం పరిధిలోకి వచ్చే ప్రభుత్వ స్థలాన్ని సుమారు 14 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవలనీ హై కోర్ట్ ఇచ్చిన తీర్పును అమలు చెయ్యాలని కోరుతూ నేడు ప్రజవానిలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మే నెలలో హై కోర్టు తీర్పునిస్తే ఇప్పటివరకు ఎలాంటి చర్యలకు పునుకోలేదని దాని వల్ల మిగితా భూమి కూడా కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని కావున వెంటనే హై కోర్టు ఇచ్చిన తీర్పుని అనుసరించి భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవలనీ



కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్,కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్,బాబు,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు: నిజామాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 20:

అద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలిని అత్యంత కిరాతకంగా హత్య చేసి, శవాన్ని దాచిపెట్టిన కేసులో నిందితుడికి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసు వివరాలను పరిశీలిస్తే..ఇంటి నుంచి దుర్వాసన రావడంతో వెలుగులోకి..ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవిందపేట గ్రామంలో నాడ్పి గంగారాం ఇంట్లో మిర్యాల పోషవ్వ గోసంగి (50) అనే మహిళ అద్దెకు నివసించేది. మామిడిపల్లి గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ అనే వ్యక్తి తరచూ ఆమె ఇంటికి వచ్చి వెళ్లేవాడు. ఈ క్రమంలో 2025 జనవరి 30వ తేదీ ఉదయం సుమారు 7 గంటల సమయంలో పోషవ్వ ఉంటున్న ఇల్లు నుంచి తీవ్రమైన దుర్వాసన రావడాన్ని స్థానికులు గమనించారు. వెంటనే వారు ఆర్మూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల వేగవంతమైన దర్యాప్తు:ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్మూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. లోతుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు షేక్ మహబూబ్‌ను అరెస్ట్ చేసి, అన్ని రకాల పక్కా ఆధారాలతో జిల్లా కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

కోర్టు విధించిన శిక్షలు ఇవే:విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన పక్కా సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను నిజామాబాద్ జిల్లా జడ్జి జి.వి.ఎన్. భారత లక్ష్మి నిశితంగా పరిశీలించారు.

నిందితుడిపై నేరం రుజువైందని నిర్ధారిస్తూ న్యాయమూర్తి కింది విధంగా తీర్పునిచ్చారు:హత్య నేరానికి: జీవిత కారాగార శిక్ష మరియు రూ. 1,000 జరిమానా.సాక్ష్యాధారాలు దాచడమే కాకుండా శవాన్ని దాచినందుకు: అదనంగా 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1,000 జరిమానా.జరిమానా చెల్లించని పక్షంలో: మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు స్పష్టం చేసింది.

పోలీస్ సిబ్బందికి కమిషనర్ అభినందనలు:ఈ కేసులో నిందితుడికి త్వరితగతిన కఠిన శిక్ష పడేలా నిరంతరం కృషి చేసిన ఆర్మూర్ ఎస్హెచ్ఓ పి. సత్యనారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాజేశ్వర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై గోవిందు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ ఎం. గంగాధర్ (PC 2033), టి. సుభాష్ (PC 266), కె. నారాయణ (PC 2073), మరియు హోంగార్డ్ శ్రీనివాస్ (870)లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ. పి. యస్. ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు.



# ఎండిఎం నిర్వాహకులపై కోడిగుడ్డు ధర ఎఫెక్ట్

- దానికి బదులు అరటిపండు లేదా పల్లి పట్టి అందజేస్తాం

- అనుమతి ఇవ్వాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాల అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 ప్రజాకలం : ప్రస్తుతం కోడిగుడ్డు ధర పెరిగిన నేపథ్యంలో దాని స్థానంలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అరటిపండు లేదా పల్లిపట్టి అందజేస్తామని ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎండిఎం నిర్వాహకులు మండల విద్యాధికారి రాజులు, తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఎంపీడీవో తాహెరా బేగంలకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు కోడిగుడ్డు అందించాలని నిబంధన ఉందని, కానీ ప్రస్తుతం దాని ధర 9 రూపాయలు ఉండగా తమకు ప్రభుత్వం కేవలం



ఒక గుడ్డుకు 6 రూపాయల చొప్పున చెల్లిస్తుందన్నారు. దీంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీని స్థానంలో విద్యార్థులకు పల్లిపట్టి లేదా అరటిపండు అందజేస్తామన్నారు. ఇందుకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఎం నిర్వాహకులు హేమలత, అంబవ్వ, బసవయ్య, సాయిలు, సువర్ణ, సరళత, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ కళాశాలను తరలించొద్దని

# ప్రజావాణిలో ఆర్డీవో కు ఫిర్యాదు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మైనారిటీ వెల్ఫేర్ కళాశాలను లింగంపేటకు తరలించొద్దని సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అఖిలపక్ష నాయకులు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎల్లారెడ్డి పట్టణంలో కొనసాగుతున్న మైనారిటీ వెల్ఫేర్ జూనియర్ కళాశాలను గత కొన్ని రోజుల క్రితం లింగంపేటకు తరలించడం జరిగిందని, దీనిపై స్థానిక అఖిలపక్ష నేతలతో పాటు ముస్లిం సంక్షేమ సంఘ సభ్యులు ఆర్డిఓ ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందించామన్నారు. కేవలం కళాశాల భవనం శిథిలావస్థలో ఉందన్న సాకుతో లింగంపేటకు తరలించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ కళాశాల భవనం ఇప్పటివరకు ఎలాంటి శిథిలావస్థకు చేరలేదని ఇంకా ఐదు సంవత్సరాల వరకు సదరు భవనాన్ని వినియోగించుకోవచ్చు అని నిపుణులు చెప్పారని వారన్నారు. ప్రస్తుతం ప్రైవేటు భవనాన్ని ఎంచుకున్నట్లు తెలిసిందని, శాశ్వత భవనం అన్ని వసతులతో నిర్మించడం కోసం కాస్త సమయం పడుతుందని సమాచారం అందిందన్నారు. అంత వరకు ప్రస్తుత జూనియర్ కళాశాల నిర్వహణకు పట్టణ కేంద్రంలోని మదర్స పాఠశాలలో అన్ని వసతులతో భవనం ఉన్నందున తాత్కాలికంగా భవనం ను వినియోగించుకోవడానికి అంగీకరించారని వారు తెలిపారు. కేవలం స్వార్థం కోసం మైనార్టీ వెల్ఫేర్ జూనియర్ కళాశాలను ఎల్లారెడ్డి నుండి లింగంపేట్ తరలించారని వారు ఆరోపించారు. కళాశాలను ఎల్లారెడ్డిలోనే కొనసాగించాలని లేకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో తరలింపు నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో బారాస పట్టణ మాజీ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్, మదర్సా నిర్వహ అధ్యక్షులు ఎజాజ్ అహ్మద్ మసూర్, భాజపా రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు రజాక్, బీ.ఎన్.పి నాయకుడు సాయిబాబు, సాయిలు తో పాటు మైనార్టీ నాయకులు ఇమ్రాన్, బర్కత్, యూనిస్, అమీర్, అజముల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.






# రైతులు ఆరుతడి పంటలనే సాగు చేయాలి

## - మండల వ్యవసాయ అధికారిణి శోభ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 ప్రజా కలం : ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురువని నేపథ్యంలో రైతులు వరికి బదులు ప్రత్యమ్నాయ ఆరుతడి పంటలను సాగు చేయాలని ఎల్లారెడ్డి మండల వ్యవసాయ అధికారిణి శోభ అన్నారు. సోమవారం ఆమె మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని ఎల్లారెడ్డి, సబ్దల్పూర్, లక్ష్మాపూర్, జంగమాయపల్లి, అన్నసాగర్, కళ్యాణి తదితర గ్రామాలలో రైతులకు ఆరుతడి పంటల గురించి అవగాహన కల్పించారు. వరికి బదులుగా పెసర, మినుము, జొన్నలు, సజ్జలు మొదలైన అరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఏ ఈ ఓ లు రాజా గౌడ్, ముఖీద్, రవీందర్ , ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పచ్చల నడుకుడలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

## : రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 20:

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని పచ్చల నడుకుడ గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF) పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (AO) బి. రాజు



మాట్లాడుతూ, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం కింద గ్రామంలోని 125 మంది రైతులతో, 125 ఎకరాలలో పూర్తిగా సేంద్రియ పదార్థాలను మాత్రమే ఉపయోగించి వ్యవసాయం చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా రైతులకు అవసరమైన కిట్లను, సేంద్రియ ఇన్పుట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులందరూ రసాయన ఎరువులు విడనాడి, సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. తద్వారా భూమి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకుంటూ.. అధిక నాణ్యత కలిగిన, ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించవచ్చని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లె నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు టాక్కరి గంగాధర్, సుస్థిర వ్యవసాయ కేంద్రం అధికారులు శివసాయి, చింత శ్రీనివాస్, భార్గవ్, వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) సుభాష్ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టుకు వ్యతిరేకంగా నిజామాబాద్‌లో PDSU మానవహారం

## : కేంద్ర మంత్రి రాజీనామాకు డిమాండ్




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 20:

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా హంగర్ స్ట్రైక్ చేపట్టిన ప్రముఖ శాస్త్రవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ నగరంలో భారీ నిరసన వ్యక్తమైంది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి నగర కేంద్రంలో మానవహారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. అనిల్ కుమార్, నగర అధ్యక్షుడు నసిర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య హక్కులు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలను శాంతియుతంగా వినిపించే విద్యార్థులు, యువత, మేధావులపై అక్రమ కేసులు బనాయించడం, అరెస్టులతో ఉద్యమాలను అణచివేయాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని వారు మండిపడ్డారు. నీట్ అవకతవకలపై విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలినీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన భారీ అవకతవకల వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని నేతలు విమర్శించారు.

ఈ పరీక్షల వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థులు నెల రోజులుగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఉధృతం కానున్న విద్యార్థి ఉద్యమాలువిద్యార్థుల పోరాటానికి సంఘీభావం తెలిపిన సోనమ్ వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి చర్యలను దేశ ప్రజలు సహించబోరని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు ఈ నిరసన ప్రజాస్వామ్య మానవహారంలో (వి డి ఎస్ యు) నగర సహాయ కార్యదర్శి సృజన్, తెలంగాణ యూనివర్సిటీ నాయకులు నితిన్, హేమాంజలి, శ్రీశాంత్, భాను, హర్షితలతో పాటు పెద్ద సంఖ్యలో కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ప్రజారోగ్య సేవలకు అరుదైన గుర్తింపు

## -డా. ఎం. మనోజ్ రెడ్డికి లయన్స్ ఇంటర్నేషనల్ 'బెస్ట్ డాక్టర్ అవార్డు'

## 'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్'తో ఘన సత్కారం -

## - ప్రజారోగ్య సేవల్లో విశిష్ట కృషికి గౌరవం

ముషీరాబాద్, జూలై 20 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రజారోగ్య సేవలను అంకితభావంతో అందిస్తూ వైద్య వృత్తిలో కరుణ, నిబద్ధత, నాయకత్వ లక్షణాలతో ఆదర్శంగా నిలుస్తున్న ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC) సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. ఎం. మనోజ్ రెడ్డి గారికి లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతిష్ఠాత్మక లి'బెస్ట్ డాక్టర్ అవార్డు'తో పాటు



'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్'లిలిను ప్రదానం చేసింది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, వ్యాధి నిరోధక చర్యలు చేపట్టడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వంటి అంశాలను గుర్తించి లయన్స్ ఇంటర్నేషనల్ ఈ గౌరవాన్ని అందించింది. డా. మనోజ్ రెడ్డి రోగుల పట్ల చూపుతున్న ఆప్యాయత, సేవాభావం, వృత్తిపరమైన నిబద్ధతతో పాటు ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా విశేషంగా కృషి చేస్తున్నారని పలువురు ప్రశంసించారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్న సందర్భంగా వైద్య సహచరులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్నేహితులు, స్థానిక ప్రజలు డా. మనోజ్ రెడ్డి గారిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఒక గంట 15 నిమిషాల్లో 50 చిత్రాలు 'విశ్వగురు వరల్డ్ రికార్డు' సాధించిన బాలుడు వేదార్త్

కూకట్ పల్లి, జులై 20, ప్రజా కలం ప్రతినిధి:

చిత్రలేఖనంలో ఐదున్నరేళ్ల మాస్టర్ వేదార్త్ అరుదైన ఘనత సాధించాడు. కేవలం గంటా 15 నిమిషాల్లో "ఏనుగు" థీమ్‌పై 50 చిత్రాలు గీసి విశ్వగురు వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించాడు. నిజాంపేట్‌కు చెందిన డాక్టర్ ఉప్పల మణికంఠ, డాక్టర్ శ్రీలత దంపతుల కుమారుడైన వేదార్త్ నిజాంపేట్‌లోని కేపీఆర్ దివ్య ప్రభాస్ ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తన అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థి అయిన వేదార్త్ ప్రత్యక్షంగా 50 విభిన్న ఏనుగు చిత్రాలను గీసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. వేదార్త్ ప్రతిభను పరిశీలించిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈ ఘనతను అధికారికంగా లి"విశ్వగురు వరల్డ్ రికార్డు"లిగా నమోదు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం మాట్లాడుతూ వేదార్త్ గీసిన ప్రతి చిత్రంలో భావవ్యక్తీకరణ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకుడు సీఈఓ డాక్టర్ సత్యవోలు రాంబాబు, డాక్టర్ సారంగపాణి, ప్రముఖ చిత్రకారుడు సురేష్, ప్రముఖ వాస్తు నిపుణుడు, ఈనాడు కాలమిస్ట్ కృష్ణాది శేషు, హైకోర్టు న్యాయవాది సీహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేదికపై వేదార్త్ ఏకాగ్రతతో వరుసగా 50 చిత్రాలను గీయడం అతిథులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచిన వేదార్త్‌ను అతిథులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# విద్య ఉద్యోగం కోసం కాకుండా విజ్ఞానానికి ఎంతో ముఖ్యం

## మంద స్వామిదాస్ కు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు ప్రధానం...

మేడిపల్లి జూలై 20 (ప్రజాకలం న్యూస్)

జిహెచ్ఎంసి పోచారం డివిజన్ చౌదరిగూడ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరిగూడ గ్రామ నివాసి మంద స్వామిదాసుకు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డును ఆదివారం రవీంద్ర భారతి ఆడిటోరియంలో ప్రధానం చేశారు. అందరికీ విద్య , విద్య అభ్యున్నతికి కృషి,సమాజ సేవ తదితర కార్యక్రమాలు సంపూర్ణ అక్షరాస్యత సేవలందిస్తున్నందుకు ఫలితంగా,గత 20 సంవత్సరాలుగా సొసైటీలో విద్యకు దూరంగా ఉన్న బాల కార్మికులను లేదా నిరుపేద విద్యార్థులను చేరదీసి వారికి పుస్తకాలు,దుస్తుల పంపిణీ,వైద్య, సామాజిక కార్యక్రమాలు, శారద ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నిర్వహించినందుకు మంద స్వామిదాస్ కు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు.ఈ మేరకు రవీంద్రభారతిలో జరిగిన అవార్డ్ ల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు డాక్టర్ పృథ్వీరాజ్ చేతుల మీదుగా స్వామిదాస్ నేషనల్ ఇండికేటర్ ఐకాన్ అవార్డులు అందుకున్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు బాల కార్మికులకు విద్యను విద్యతోపాటు వైద్యం అందించేందుకు కృషి చేశారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మంద స్వామిదాస్ మాట్లాడుతూ విద్య ఎవరికి



సొంతం కాదని, విద్యతో నాస్తి దుర్భిక్షం,విద్య కేవలం ఉద్యోగం కోసమే కాకుండా ఉపాధి కోసం సామాజిక సేవ కోసం ఉపయోగించాలని అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో గత 20 సంవత్సరాలుగా పేద,నిరుపేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేసినందుకు గర్వంగా ఉందని, శారద ఎడ్యుకేషనల్ సొసైటీవారి ఆధ్వర్యంలో తమకు ఈ అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ పట్నం కమల్ మనోహర్, పట్నం సుజాత, రవీందర్, వెంకటేష్,మాధవి లత,కెబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు మందుల రాధా కృష్ణ.

## -డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

సంగారెడ్డి ప్రతినిధి జులై 20( ప్రజా కలం):

బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాధా కృష్ణ సోమవారం డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాధ కృష్ణ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో రాష్ట్రం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్ , జార్జ్ , కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్ ,తోపాజి హరీష్, నగేష్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంతో ముందుకెళ్తే ఎవరెస్టు శిఖరానైనా అధిగమిస్తాం

- ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలి
-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భుదాన్ పోచంపల్లి జులై 20 (ప్రజా కలం )

విద్యార్థులు క్రమశిక్షణ బాటలో ముందుకెళ్లి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ విజయం వైపు ముందుకెళ్తే లక్ష్యాన్ని సాధిస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో కల్పనా ఫౌండేషన్, త్రివేణి సంగం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు వెండి పథకంలో బహుకరించడమైనది. 2024-25,2025-26 విద్య సంవత్సరంలో మండల స్థాయిలో అత్యంతమ ప్రతిభను కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరంలో నలుగురు విద్యార్థులు,2025-26 విద్యా సంవత్సరంలో ముగ్గురు విద్యార్థులు ప్రదర్శించిన అత్యంతమ ప్రతిభకు వెండి పతకములతో పాటు ప్రశంస పత్రం అందజేయడమే కాకుండా 2026 సంవత్సరంలో మండల ర్యాంకులను కైవసం చేసుకున్న విద్యార్థులు సాయి మనోజ్ రెడ్డి 567/600, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జస్వంత్ కుమార్580/600, రావుల చరణి 578/600, గౌతమి గ్రామర్ హై స్కూల్ విద్యార్థులను అందజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యంత మా ఫలితాలను సాధించిన ముగ్గురు విద్యార్థులకు వెండి పతకములు, ప్రశంస పత్రములతో పాటు ఒక్కొకరికి 2500 రూపాయల నగదును బహుమతిగా అందజేయడం జరిగింది. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు లక్ష్యం వైపు అనుకున్న గమ్యాన్ని చేరుతామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్పర్సన్ కొయ్యడ రజిని, బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య, కల్పన ఫౌండేషన్ నిర్వాహకులు తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, తడక లావణ్య, కల్పనా ఫౌండేషన్ - త్రివేణి సంగం ప్రతినిధులు దయానంద్, రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు విద్యావేత్తలు విద్యార్థులకు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా కలం వార్తకు స్పందించిన భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం

**ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా టాయిలెట్లు ఏర్పాటు**

**మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం చొరవతో టాయిలెట్లు ఏర్పాటు**



భూదాన్ పోచంపల్లి, జులై 20, (ప్రజా కలం)

రాజుల సొమ్ము రాళ్ల పాలు అంటే ఇదేనా..అనే ప్రజా కలం వార్తకు భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం స్పందించి వెంటనే ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో వెంటనే మున్సిపల్ సిబ్బందితో ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ టాయిలెట్స్ ను శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల కోసం టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. కానీ వాటిని ఉపయోగించకుండా వదిలివేశారు. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే మహిళలకు పురుషులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలుసుకున్న ప్రజా కలం ప్రతినిధి వార్త ప్రజా కలం పత్రికలో రావడంతో స్పందించిన మున్సిపల్ చైర్మన్ వెంటనే టాయిలెట్స్ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది. ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన ప్రజా కలం పత్రికను మున్సిపల్ చైర్మన్ అభినందించారు. ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ప్రజలం పత్రిక పని చేస్తుంది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ప్రజా కలం పత్రిక లక్ష్యం







# రాజుల సొమ్ము రాళ్ళ పాలు అంటే ఇదేనా?

- పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి దాదాపు 6 సంవత్సరాలు గడచిన పట్టించుకోరా...
- ప్రభుత్వ సొమ్ము అంటే ఎవరికి లెక్క లేదా...
- ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలకు టాయిలెట్ లేక ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా
- లక్షల రూపాయలు ఖర్చు చేసి టాయిలెట్ కట్టి ఎందుకు ఉపయోగించడం లేదు
- తక్షణమే ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న టాయిలెట్స్ ని ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం జోక్యం చేసుకోవాలి

భుదాన్ పోచంపల్లి జులై 18 ( ప్రజా కలం )

రాజుల సొమ్ము రాళ్ళ పాలు అంటే ఇదేనా అని యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో ఎమ్మార్వో కార్యాలయంలో నిరుపయోగ కరంగా ఉన్న టాయిలెట్ చూస్తే అర్థమవుతుంది.యాదాద్రి భువనగిరి జిల్లా భుదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఎమ్మార్వో కార్యాలయంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి దాదాపు 6 సంవత్సరాలు గడిచాయి. ఇప్పటి వరకు ప్రజలకు అందుబాటులోకి టాయిలెట్స్ తీసుకురాకపోవడానికి గల కారణాలయంతో అధికారులు చెప్పాలన్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల కోసం నిర్మించిన ప్రభుత్వ టాయిలెట్స్ ని ఎందుకు ఉపయోగించడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం వేల సంఖ్యలో ప్రజలు వస్తూ ఉంటారు అందులో మహిళలు పురుషులు ఉంటారు ఇక్కడ ప్రభుత్వ కార్యాలయంలో టాయిలెట్స్ లేకపోవడం వల్ల ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు లక్షల ఖర్చుపెట్టి టాయిలెట్స్ ఎందుకు నిర్మించారో , ఎందుకు ఇలా వదిలేసారు. అధికారులకే తెలియాలి మరి గతంలో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి హయాంలో నిర్మించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చూడదానికి పేరుకు మాత్రమే టాయిలెట్స్ ఉన్నాయి ప్రతినిత్యం ఎమ్మార్వో ఆఫీస్ కి ఎంపీడీవో ఆఫీస్ కి ఎంతోమంది ప్రజలు వారి వారి సమస్యల గురించి వచ్చి వెళుతుంటారు. కనీసం పబ్లిక్ టాయిలెట్లు ఉపయోగించడానికి లేకపోవడంతో ఇబ్బందులకి తలెత్తుతున్నారు. ముఖ్యంగా ఆడవాళ్ళు మాత్రం చాలా ఇబ్బందిగా ఉన్నది. అధికారులు వారి వారి కార్యాలయంలో టాయిలెట్స్ ఉంటే సరిపోతుందా. ప్రజలకు అవసరం లేదా ఇప్పుడు ఉన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలిచి రెండు సంవత్సరాలు గడిచాయి. ఎంపీడీవో కార్యాలయానికి ఎన్నోసార్లు వచ్చారు.

ఇది కనిపించడం లేదా, చూసి చూడనట్టుగా వెళ్ళి వస్తున్నారేమో అని అక్కడ ఉన్న స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి తక్షణమే స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం జోక్యం చేసుకొని సమస్యకు పరిష్కారం చూపించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నందిగామలో నిర్మాణాల మాయాజాలం!..

-ఇళ్ల అనుమతులు.. వ్యాపార నిర్మాణాలు!..
-నందిగామలో నిబంధనలకు తూట్లు..
-అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం!..
-అవినీతి ఆరోపణలతో ప్రజల్లో ఆగ్రహం..



పటాన్‌చెరు, జులై 20 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గం నందిగామ గ్రామంలో గృహ నిర్మాణాల పేరుతో అనుమతులు తీసుకుని వాణిజ్య నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. నిర్మాణ నిబంధనలను బేఖాతరు చేస్తూ జరుగుతున్న ఈ వ్యవహారంపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు పొంది, వాటిని వ్యాపార సముదాయాలుగా మార్చుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు నిర్మాణ అనుమతుల పరిశీలన, క్షేత్రస్థాయి తనిఖీలు సక్రమంగా జరిగితేనే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నందిగామలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలకు కూల్చివేయాలని గ్రామ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉన్నా అమలు చేసే యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తే అక్రమ నిర్మాణాలకు మరింత ప్రోత్సాహం లభించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# ప్రభుత్వ కుట్ర,ప్రైవేట్ చేతుల్లోకి విద్యా వ్యవస్థ?

## తగ్గుతున్న పాఠశాలు,విద్యా కమిషన్ రిపోర్ట్ కారణమా?
## ప్రభుత్వాన్ని పడగొట్టడం ఖాయమని కవిత హెచ్చరిక



హైదరాబాద్, జూలై 20 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వ విద్యా వ్యవస్థను దెబ్బతీస్తూ, దానిని పూర్తిగా ప్రైవేట్ పరం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విద్యా కమిషన్ రిపోర్ట్ నెపంతో రాష్ట్రంలోని 27 వేల పాఠశాలలను,4 వేలకు కుదించే ప్రయత్నం జరుగుతోందని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల జోలికి వస్తే ప్రజలు ఈ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఖాయమని ఆమె హెచ్చరించారు.ప్రభుత్వ తీరును తెలంగాణ రక్షణ సేన మొదటి నుంచీ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో ఒక్కో పాఠశాలకు రూ.146 కోట్లు చొప్పున 72 స్కూళ్లకు దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఈ టెండర్లలో భారీ గోల్‌మాల్ జరిగిందని ఆరోపించారు. సగానికి పైగా పనులను మేఘా, కేఎంవీ అనే రెండు సంస్థలకే కట్టబెట్టారని విమర్శించారు. సదరు సంస్థలు 5 శాతం ఎక్సెస్ కోట్ చేయడం వల్ల ప్రభుత్వంపై రూ.600 కోట్లకు పైగా అదనపు భారం పడుతోందని వెల్లడించారు.దీనితో టెండర్లలో రింగ్ జరిగిందని తెలియజేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఎంపీకి చెందిన వెలుగు పత్రికలోనే ఈ విషయాన్ని రాశారని, టెండర్లలో జరిగిన అక్రమాలపై సీఎం ప్రజలకు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నిర్మాణం ఆలస్యం..

అసలు రెండేళ్ల కాలంలో ఈ స్కూళ్ల నిర్మాణం పూర్తి కాదని, కనీసం మూడేళ్లకు పైగా సమయం పడుతుందని కవిత తెలిపారు. రెవెన్యూ డివిజన్‌కు ఒక స్కూల్ నిర్మిస్తే విద్యార్థులు అక్కడికి వెళ్లడానికి బస్సులు ఏర్పాటు చేయాలని, ఆ బస్సుల కాంట్రాక్టు కూడా మేఘా సంస్థకే ఇచ్చేలా కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఊరికి దూరంగా స్కూళ్లు పెడితే ముఖ్యంగా ఆడపిల్లలు తీవ్రంగా నష్టపోతారని, వారిని దూర ప్రాంతాలకు తల్లిదండ్రులు పంపించరని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామాల్లోనే బడులు ఉండాలని, దీనికోసం గ్రామ సర్పంచులు పోరాడాలని పిలుపునిచ్చారు.

అందని బుక్స్, దుస్తులు..

పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు ఇంకా యూనిఫామ్స్ ఇవ్వలేదని, పిల్లలకు ఇస్తామన్న బ్రేక్ ఫాస్ట్ కూడా అమలు కావడం లేదని విమర్శించారు. మధ్యాహ్న భోజనంలో ఇచ్చే గుడ్డుకు ప్రభుత్వం రూ.6 మాత్రమే ఇస్తోందని, కానీ బయట గుడ్డు ధర రూ.8 ఉందన్నారు. వారానికి మూడు రోజులు కాకుండా ఐదు రోజుల పాటు గుడ్డు అందించాలని, గుడ్డు ధరను రూ.8 కి పెంచాలని డిమాండ్ చేశారు. స్కూళ్లకు బడ్జెట్ ఇవ్వాల్సిన ప్రభుత్వం, బకాయిలు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తుందని స్పష్టం చేశారు.మరోవైపు గ్రామాల్లోకి కార్పొరేట్ స్కూళ్లకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూళ్లను కుదిస్తే ఉన్న ఉపాధ్యాయులను ఏం చేస్తారని, కొత్తగా టీచర్ల రిక్రూట్ మెంట్ చేపడతారా లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నాలను తెలంగాణ రక్షణ సేన ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని,ఈ కుట్రలను తిప్పి కొడతామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి దిశా నిర్దేశాన్ని ప్రతి ఒక్కరు సీరియస్ గా తీసుకోవాలి

## మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి,జులై20(ప్రజా కలం ప్రతినిధి)

ముఖ్యమంత్రి దిశా నిర్దేశాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. సోమవారం ఆనంద్ బాగ్ లోని మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎస్ఐఆర్ (SIR) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు అబ్జర్వర్ సమీర్ కౌశల్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటర్ ను కాపాడుకునేందుకు ప్రతీ కార్యకర్త గట్టిగా పని చేయాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆగస్టు 3 వరకు తేదీని పొడగించినందున దాని సద్వినియోగం చేసుకొని ఓటర్లకు ఇబ్బంది లేకుండా పార్టీ శ్రేణులు నాయకులు పనిచేసి అర్హుల ఓట్లను తప్పిపోకుండా కాపాడాలని వారందరికీ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉంటుందని వారు అన్నారు. వీటన్ని విషయాల పైన ముఖ్యమంత్రి రాష్ట్ర నాయకత్వం నియోజకవర్గం సూచించిందని అందుకు సహకరిస్తూ ఎస్ ఐ ఆర్ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరం ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు వై ప్రేమ్ కుమార్,జితేంద్రనాథ్ నియోజకవర్గం ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి, అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్,పిట్టల శ్రీనివాస్,జి ఎన్ వి సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్,రాందాస్ సంతోష్ ముదిరాజ్, పార్థసారథి,డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్, సత్యమూర్తి వినోద్ యాదవ్,యూసుఫ్ భాయ్,పిట్టల నాగరాజు, శ్రీకాంత్,ఆశా,ఇందిర ప్రియదర్శిని, శారద,సుమలత యాదవ్, కనకలక్ష్మి, పుష్పలత, సిరిగిరి రాజు,సనాది శంకర్,సందీప్ గౌడ్,పార్థు,బాల్ రాజ్ యాదవ్, వెంకటేష్, చుంకూ శ్రీనివాస్,కుట్టి శ్రీనివాస్,బాబు,ఇస్త్రారి, సత్యనారాయణ,బ్రహ్మయ్య, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# సరూర్‌నగర్ సభలో వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

## సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలపై యూత్ కాంగ్రెస్ ఆగ్రహం

### యువతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సహించబోమని హెచ్చరిక

మహేశ్వరం, జులై 20, (ప్రజా కలం)

సరూర్‌నగర్‌లో ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సభలో కొందరు విద్యార్థుల ముసుగులో పాల్గొన్న వ్యక్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు, యువతను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన యూత్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉపాధి కల్పన, ఉద్యోగ నియామకాలు, విద్యా రంగ సంస్కరణలు, నియామక వ్యవస్థలో పారదర్శకత వంటి అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. వారి వివరాల ప్రకారం, డిసెంబర్-2023 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. ఒకే ఏడాదిలో 53,310 ఉద్యోగాలను భర్తీ చేసి తెలంగాణ చరిత్రలోనే కొత్త రికార్డు




నమోదు చేసిందని, రెండేళ్లలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, గతంలో పెండింగ్‌లో ఉన్న 16,067 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేసిందని వివరించారు. అదే విధంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు టీఎస్‌పీఎస్సీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి యూపీఎస్సీ తరహాలో మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. యువత ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావడానికి వార్షిక జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టడం, వయోపరిమితి సడలింపు కల్పించడం, ఇప్పటికే 31,798 కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.

విద్యారంగంలో మోడల్ స్కూళ్లు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా సంస్థల ఏర్పాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ నాయకత్వం యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి పలు ప్రశ్నలు సంధించారు. పదేళ్ల పాలనలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు లక్షా అరవై వేల ఉద్యోగాలకే పరిమితమయ్యారని, టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనతో లక్షలాది నిరుద్యోగుల భవిష్యత్తు ఎందుకు దెబ్బతిన్నదని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేపడుతుండగా దానిని స్వాగతించకుండా విమర్శలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు. సరూర్‌నగర్ సభలో కొందరు వ్యక్తులు ప్రజాప్రతినిధులపై దాడులు చేసేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని, అలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను రెచ్చగొట్టడం, అసభ్యకర వ్యాఖ్యలను ప్రోత్సహించడం మానుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తూప్రాకుర్దు సర్పంచ్ రాజు గొల్లురి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గణేష్, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్, శివగంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, ఏర్పుల శ్రీశైలం, నాగేందర్ నాయక్, రవి నాయక్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నడికుడి శివ,ఒగ్గు శంకర్, పుట్లగారి చందు, ప్రభు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు, రాకేష్, శ్రీను, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఘనంగా ముగిసిన డివిజన్ స్థాయి చెస్ పోటీలు

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి: ఎన్.సి. సంతోష్

గజ్వేల్:20 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నిర్వహించిన డివిజన్ స్థాయి చెస్ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. స్వామి వివేకానంద సేవాసమితి, రాచకొండ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన




సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి.సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ డివిజన్ స్థాయిలో చెస్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గెలుపు, ఓటములు సహజమని,వాటిని సమానంగా స్వీకరించి మరింత మెరుగైన ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం కబడ్డీ,క్రికెట్ వంటి క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తున్న నేపథ్యంలో,చెస్ వంటి ఇండోర్ క్రీడలను ప్రోత్సహించే ఆలోచనతో ఈ పోటీలను నిర్వహించిన నిర్వాహకులు హరీష్ రెడ్డి, వారి బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్త చంటి, వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు హరీష్ రెడ్డి,బెలిదే మణికంఠ,రాచకొండ ప్రశాంత్, నవీన్ గౌడ్,లింగ శ్రీకాంత్, రాజశేఖర్ రెడ్డి,యాదగిరి, మహేష్,సామాజిక కార్యకర్త సాధక్ పాషా,లొకేష్, వెంకటరామిరెడ్డి,నర్సింలు, కైలాస ప్రశాంత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాభిమానులు,నిర్వాహక కమిటీ సభ్యులు హాజరయ్యారు.




# 57 ఉపకులాల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం.-పలు కీలక తీర్మానాలు

సిద్దిపేట:20 జూలై ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేటలో 57 ఉపకులాల వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేష్ అధ్యక్షతన ఆయన నివాసంలో 57 ఉపకులాల ముఖ్య నాయకులు, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపకులాల అభివృద్ధి, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ బలోపేతం,కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు మద్దతు తదితర అంశాలపై చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్‌లో ఉపకులాల ప్రతినిధులకు రాష్ట్ర కార్యదర్శులుగా అవకాశం కల్పించినందుకు బైరి వెంకటేష్‌కు సమావేశంలో పాల్గొన్న నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా



సత్కరించారు. అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ఎన్ఐఆర్ కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ఉపకులాల ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యాచరణపై డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు బైరి వెంకటేష్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్‌ను బలోపేతం చేసేందుకు నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలోని 57 ఉపకులాల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆ కార్పొరేషన్‌కు బైరి వెంకటేష్‌ను ఛైర్మన్‌గా నియమించాలని,కుల ధ్రువీకరణ పత్రాలను తహసీల్దార్ల ద్వారా జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశం ముగింపులో సామాజిక ఐక్యత, ఉపకులాల అభ్యున్నతి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు. అనంతరం "జై భీమ్ -- జై జై భీమ్", "57 ఉపకులాల ఐక్యత వర్ధిల్లాలి", "బైరి వెంకటేష్ నాయకత్వం వర్ధిల్లాలి'', ''డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు.

# సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 11వ అఖిల భారత పోలీస్ క్రీడలు

## క్రీడల్లో పాల్గొననున్న 36 టీంలు,1600 క్రీడాకారులు

## ఈ నెల 23 నుంచి 30 వరకు పోటీలు

## వేదికైనా జీఎమ్‌సీ బాలయోగి ఇండోర్ స్టేడియం

హైదరాబాద్, జూలై 20 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎమ్‌సీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జూలై 23 నుంచి 30 వరకు 11వ అఖిల భారత పోలీస్ జూడో క్లస్టర్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎన్ఐఎస్ఏ డైరెక్టర్ హర్‌ప్రీత్ కౌర్ సోహితెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ




లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..అఖిల భారత పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ఈ క్రీడలు తలపెట్టిన ట్లు వెల్లడించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 36 రాష్ట్రలకు చెందిన పోలీస్, కేంద్ర సాయుధ భద్రతా దళాల (సీఏపీఎఫ్) నుంచి 1,600 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారని స్పష్టం చేశారు. జూడో,వుషు,టేక్వాండో, కరాటే, పెంచాక్ సిలాట్ క్రీడాంశాల్లో పోటీపడనున్నారని స్పష్టం చేశారు. ఈ వేడుకలకు పారుపల్లి కశ్యప్,రోయింగ్ కోచ్ ఇస్మాయిల్ బైగ్‌లు పాల్గొని క్రీడా పోటీలకు సంబందించిన మస్కట్ వీరాను ఆవిష్కరించారని తెలిపారు. త్వరలో జరగనున్న ఆసియా క్రీడలను దృష్టిలో ఉంచుకుని ఈ పోటీలు అథ్లెట్లకు అంతర్జాతీయ స్థాయి అనుభవాన్ని అందిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర జంతువైన మచ్చల జింక ఆధారంగా రూపొందించిన ఈ ఛాంపియన్‌షిప్ నాడా ఆధ్వర్యంలో యాంటీ డోపింగ్ పరీక్షలు, క్రీడాకారులకు అన్ని రకాల వైద్య, వసతి ఏర్పాట్లు పూర్తి చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలు కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిధిగా పాల్గొని పోటీలను ప్రారంభిస్తారని వివరించారు. పోలీస్, కేంద్ర బలగాలు అంటే శరీర పటిష్టత అని పారుపల్లి కశ్యప్,రోయింగ్ కోచ్ ఇస్మాయిల్ బైగ్ వెల్లడించారు. ఏకగ్రత, సమిష్టి కృషి కి క్రీడలు నిదర్శనం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు అధికారులు పాల్గొన్నారు.




# రాయపోల్‌లో మూడు రోజులు ఉపాధ్యాయులకు శిక్షణ.

## మండల విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి.

దుబ్బాక ప్రజాకలం జూలై 20.

రాయపోల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్‌లో నిర్వహిస్తున్న మూడు రోజుల మండల స్థాయి సమీకృత సేవాకాల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్.రాజగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. శిక్షణలో నేర్చుకున్న నూతన బోధనా విధానాలను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను ఆచరణలో పెట్టినప్పుడే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ సమయానికి హాజరై శిక్షణలో పూర్తిస్థాయిలో పాల్గొనాలని, చర్చలు, బృంద కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని, తక్కువ వ్యయంతో బోధన-అభ్యసన సామగ్రి తయారు చేసి విద్యార్థులకు ఆసక్తికరంగా బోధించాలని సూచించారు. నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల ఫలితాలు, పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, వనరుల వ్యక్తులు కనకారెడ్డి, చంద్రశేఖర్, రాజు, సాజిత్, క్లస్టర్ వనరుల వ్యక్తులు స్వామిగౌడ్, యాదగిరి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ కె.నర్సింలు

## ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి..

## నేరాల దర్యాప్తు వేగవంతం చేయాలి

గజ్వేల్ నియోజకవర్గం:20 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కూక్ పోలీస్ స్టేషన్‌ను గజ్వేల్ ఏసీపీ కె.నర్సింలు సోమవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లోని రికార్డులు,కేసు ప్రాపర్టీ, కేసులకు సంబంధించిన వాహనాలు,సిబ్బంది పనితీరును పరిశీలించిన ఏసీపీ,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవప్రదంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ విభాగం, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, సీసీటీఎన్ఎస్ తదితర విభాగాల పనితీరును సమీక్షించి, సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ఆర్థిక నేరాలు,దొంగతనాలు, ఇతర నేరాల దర్యాప్తును నిష్పాక్షికంగా,వేగవంతంగా పూర్తి చేయాలని మర్కూక్ ఎస్ఐ ఎస్.కె. యూనుస్ అహ్మద్ అలీతో పాటు పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీలో గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవిరాజు పాల్గొన్నారు.



# పాలన గాలికి,ఢిల్లీకి మూటలు..చిచోర సీఎం అని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు..

హైదరాబాద్, జూలై 20 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఒక చిచోరా అని, ఆయనకు పాలన చేతకాక తెలంగాణను దోచుకోవడం, ఢిల్లీకి మూటలు పంపడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ ధ్వజమెత్తారు.

బాన్సువాడ నియోజకవర్గములో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలు,పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో పడిపోయిందని,ఆరు గ్యారెంటీలు అభాసుపాలయ్యాయని విమర్శించారు.



కోల్డ్ స్టోరేజ్‌లో ప్రభుత్వం..

రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు ఉంటే ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్‌లో పడుకుందని కేటీఆర్ మండిపడ్డారు.కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలు అవుతుంటే, నిజాంసాగర్ ప్రాజెక్టును నింపడానికి మోటార్లు నడిపే బటన్ నొక్కడానికి రేవంత్ రెడ్డి కి బాధేంటని ప్రశ్నించారు.చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి కాళేశ్వరం పై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక తెలంగాణ రైతుల కోసం తమ రక్తం ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రములో 70 వేల ఉద్యోగాల నియామకాల పై తాను విసిరిన సవాల్‌ను స్వీకరించే దమ్ము సీఎంకు లేదని, రుజువు చేస్తే రాజీనామాకు సిద్ధమని స్పష్టం చేశారు. నాడు ఒట్టేసి..నేడు మునిగే పడవలో పోచారం శ్రీనివాస్ రెడ్డిపై విమర్శలు చేస్తూ, గాచారం బాగాలేకనే ఆయన కాంగ్రెస్ అనే మునిగే పడవ ఎక్కారని ఎద్దేవా చేశారు.

తెలంగాణ తిరుమల బాన్సువాడ వెంకటేశ్వర స్వామి సాక్షిగా కేసీఆర్‌తోనే ఉంటానని ఒట్టేసి మాట తప్పిన పోచారానికి వెంకన్న స్వామి శాపం తప్పదని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బాన్సువాడలో పోచారంను ఓడించి మళ్లీ గులాబీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపార వేత్త శ్రీనివాస్ కు పార్టీ కండువా కప్పి గులాబీ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, హనుమంత్ షిండే, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పోలీసుల లాఠీఛార్జ్ శోచనీయం,కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డ కేటీఆర్

### నిరసనకారులపై దాడులు ప్రజాస్వామ్య విరుద్ధం

సిటీ బ్యూరో:జులై 20:ప్రజాకలం ప్రతినిధి

శాంతియుతంగా, నిరాయుధంగా నిరసన తెలుపుతున్న వారిపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయు ప్రయోగించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామరావు తీవ్రంగా ఖండించారు. ఈ చర్య ప్రజాస్వామ్య విరుద్ధమని ఎక్స్ వేదిక గా స్పందించారు. ప్రజలు, విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సింది పోయి,లాఠీలు, రసాయన వాయువులతో అణచివేయాలని శోచనీయమన్నారు.ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రసాదించిందని, ఆ హక్కును దౌర్జన్యంగా అణచివేయడం సాధ్యం కాదని పలువురు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో వ్యతిరేక స్వరాలను, నిరసనలను ముక్కలు చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జవాబుదారీతనం కోసం పోరాడుతున్న ప్రతి విద్యార్థికి, పౌరుడికి మద్దతుగా నిలుస్తూ, వారంతా సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.



# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి
- ఘనంగా మంచాల, యాచారం మండలాల సంయుక్త సమావేశం
- జర్నలిస్టులు అందరికీ అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డుల మంజూరుకై ప్రభుత్వంతో చర్చలు
- రంగా రెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ

ఇబ్రహీంపట్నం, జులై 20, (ప్రజా కలం)

జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిరంతరం అండగా ఉంటుందని, సమస్యల సాధనలో రాజీలేని పోరాటం చేస్తుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నాడు మంచాల, యాచారం మండలాల టీయూడబ్ల్యూజే సంయుక్త విస్తృత స్థాయి సమావేశం రంగా రెడ్డి జిల్లా మంచాల మండలం కాగజ్ ఘాట్ లోని సిరి నేచర్ వ్యాలీ రిసార్ట్ లో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు శ్రమిస్తూ, సమాజ శ్రేయస్సుకై పాటుపడుతున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లయిన అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ కార్డుల మంజూరు, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డుల పునరుద్ధరణ, అలాగే కుటుంబాలకు ధీమానిచ్చేలా గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించే విషయాలపై ఇప్పటికే యూనియన్ తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వీటి సాధన వరకు ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో జర్నలిస్టులంతా విభేదాలు వీడి, ఒకే తాటి పైకి వచ్చి యూనియన్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



అనంతరం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సలీం పాషా, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణలు మాట్లాడుతూ.. మండల స్థాయిలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యలపై త్వరలోనే జిల్లా కలెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు లేదా అక్రమ కేసులు జరిగితే యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని, లీగల్ సెల్ ద్వారా వారికి పూర్తి న్యాయ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ప్రతి నియోజకవర్గం లో హెల్త్ క్యాంపు లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు పాండు యాదవ్, పాండురంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, ఆంజనేయులు, సూర్యనారాయణ, రమేష్,మాజీ జిల్లా అధ్యక్షులు ఆనంతుల శ్రీనివాస్, ఈసీ సభ్యులు ఇలియాజ్ షరీఫ్, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, పాండు, సీనియర్ జర్నలిస్టులు బియ్యాని సురేష్, మొకిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొని జర్నలిస్టుల హక్కుల రక్షణకు స్థానిక కమిటీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో మంచాల, యాచారం మండలాల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, మరియు డిజిటల్ మీడియా జర్నలిస్టులు, వివిధ పత్రికల విలేఖరులు, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మంచాల మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడుహూహూకోటప్ప, ప్రధాన కార్యదర్శి రంజిత్, కోశాధికారిగా శాస్త్రి, వైస్ ప్రెసిడెంట్ మహేష్, మధుసూదన్ రెడ్డి కాగా

టీయూడబ్ల్యూజే యాచారం మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు పెంటయ్య,

ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ గా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని టీయూడబ్ల్యూజే జిల్లానాయకులు సన్మానించారు. అనంతరం జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## కౌలు రైతు కర్రోళ్ళ స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలి.

### -డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

గజ్వేల్:20 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల్ దాచారం గ్రామానికి చెందిన యువ కౌలు రైతు కర్రోళ్ళ స్వామి గత 12 రొజుల క్రితం అప్పుల బాధతో ఇబ్బంది పడుతూ పురుగుల మందు తాగి ఆర్ వి యం హస్పటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మరణించిన స్వామి(28) పార్థివ దేహన్ని వారి స్వగ్రామం దాచారానికి వెళ్ళి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దానరి ఏగొండ స్వామి నివాళు లర్పించడం జరిగిందన్నారు.మృతినికి బార్య, చెల్లే, తండ్రి( లేట్ )తల్లి వికలాంగురాలైన రాజవ్వ(45) ఉన్నారు.ఒక్కడే కొడుకు కావడంతో వృత్తిరిత్య వ్యవసాయ కుటుంబం కాబట్టి ఉన్న కొద్దిపాటి భూమితో పాటు కౌలుకు తిసుకొని వ్వవసాయం చేస్తుండేవాడు.ఈ సారి అతనికి ఉన్న ఎకరం భూమితో పాటు కౌలు కు 12 ఎకరాలు తిసుకొని వ్వవసాయం చేస్తున్నాడు.కాలం కలిసిరాక గతంలో చెల్లే పెళ్ళికి చేసిన అప్పులు,కౌలుకు తిసుకొని చేస్తున్న వ్వవసాయం లో బారిగా నష్టం రావడం వలన అప్పుల బాధతో అనేక అవస్థలు పడుతూ చనిపొయున స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం అదుకొవాలన్నారు.




# హైడ్రా ప్రజావాణికి 47 ఫిర్యాదుల వెళ్ళువ..

### ప్రభుత్వ భూములు, రహదారులను కాపాడాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 20 (ప్రజా కలం ప్రతినిధి)

హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభింస్తుందని అధికారులు తెలిపారు. సోమవారం హైడ్రా కార్యాలయంలో




తలపెట్టిన ప్రజావాణి ద్వారాప్రభుత్వ భూములు,చెరువులు,పార్కులు,రహదారుల ఆక్రమణలను అరికట్టి వాటిని రక్షించాలని కోరినట్లు స్పష్టం చేశారు.గ్రేటర్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 47 ఫిర్యాదులు రావడంతో, హైడ్రా కమిషనర్ వాటన్నింటినీ నేరుగా పరిశీలించి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించారు.ఆక్రమణల తొలగింపులో హైడ్రా వేగంగా,పారదర్శకంగా వ్యవహ రిస్తోందని బాధితులు తెలిపారు.తమ ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లోని సర్వే నంబర్ 4, 5, 8, 9, 10, 41 పరిధిలో ఉన్న 26 ఎకరాల 16 గుంటల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం బదిలీ చేయరాని లావని పట్టా భూములపై ఫోర్జరీ రికార్డులతో అక్రమ లావాదేవీలు,అనధికార నిర్మాణాలు జరుపుతున్నారని ఆరోపించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

కీసర మండలం దైరా గ్రామంలో సర్వే నంబర్ 181 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఫామ్‌హౌస్ నిర్మించడమే కాకుండా మరికొంత భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఫిర్యాదు అందినట్లు హైడ్రా అధికారులు తెలిపారు.గగన్‌పహాడ్‌లోని ములగను లేక్, మామిడికుంట, అప్ప చెరువు, బ్రాహ్మణ చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో జరిగిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.మరోవైపు పోచారంలో 21 అడుగుల ప్రభుత్వ రహదారి ఆక్రమణ, బోడుప్పల్‌లోని బాలచిత్తారీ నగర్, చెంగిచెర్ల క్రెసెంట్ నగర్‌లలో పార్కు స్థలాలు, రహదారుల ఆక్రమణల పై కూడా హైడ్రాకు ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. మరోవైపు నిజాంపేట్ తుర్క చెరువు ఖీూ పరిధిలోని లేక్ వ్యూ అపార్ట్‌మెంట్ రిటైనింగ్ వాల్‌ను తొలగిస్తే 60 కుటుంబాల భద్రత ప్రమాదంలో పడుతుందని, ఏలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అపార్ట్‌మెంట్ వాసులు హైడ్రాను కోరారు.

# బిస్లరి పరిశ్రమ కార్మికులు చెట్ల కొమ్మలు కట్టుకొని వినూత్నం నిరసన.

### అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి .

### కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై కార్మిక శాఖ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..

### -జూలై 25న చలో బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ - సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్ .

సంగారెడ్డి ప్రతినిధి జులై 20( ప్రజా కలం): బిస్లరి వర్షములో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తున్న బిస్లరి యాజమాన్యంపై కార్మిక శాఖ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.. సోమవారం 40 రోజున బిస్లరీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. బిస్లరీ యాజమాన్యం మొండి వైఖరి ఆటవిక చర్యలతో కార్మికులు రోడ్నపడాని నిరసిస్తూ చెట్ల కొమ్మలు కట్టుకొని వినూత్నంగా ఆందోళన చేయడం జరిగింది . ఈ సందర్భంగా అతివేల మానిక్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా కార్మికులు పరిశ్రమ అభివృద్ధి కోసం శ్రమించారని అన్నారు. ఒక్క ప్లాంట్ ద్వారా ఎన్నో ప్లాంట్లను ఏర్పాటు చేసి వేల కోట్లు గడించిందనీ అన్నారు కార్మికులు హక్కులు ఉద్యోగ భద్రత కోసం చట్టబద్ధంగా యూనియన్ ఏర్పాటు చేసుకుంటే యాజమాన్యం కక్ష సాధింపులతో ఐదు మంది యూనియన్ నాయకత్వాన్ని అక్రమంగా తొలగించిందని అన్నారు. తొలగించే 9 నెలలైనా యాజమాన్యం మొండిగా వివరిస్తుందని అన్నారు. గత 40రోజు లు కార్మికులు సమ్మె చేస్తున్నారని అన్నారు. చట్టాలు విల్లంగిస్తున్న యాజమాన్యంపై కార్మిక శాఖ ఎందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధులు తీసుకోవాలని వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు జులై 25వ తేదీన చలో బిస్లరీ కార్యక్రమం నిర్వహి స్తున్నామని అన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు గారు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొం టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాజు యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి నాయకులు నాగరాజు నవీన్ అజయ్ ప్రవీణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును కాపాడుకునేందుకు SIR ఫారం తప్పనిసరి: మేకల సారంగపాణి

సికింద్రాబాద్:జులై 20:ప్రజాకలం ప్రతినిధి

ఓటరు గుర్తింపు కార్డు ఉన్నంత మాత్రాన పేరు ఓటరు జాబితాలో శాశ్వతంగా ఉంటుందని భావించవద్దని, ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రత్యేక సాంద్ర పరిశీలన (SIR) ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తెలిపారు.నిర్ణీత గడువు లోపు ఎన్యూమరేషన్ ఫారమ్స్ పూర్తి చేసి బూత్ లెవల్ అధికారులకు (BLO) అందజేయకపోతే నిబంధనల ప్రకారం ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, ఓటర్లు సరైన సమాచారం ఇచ్చి తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ ఎన్యూ మరేషన్ కార్యక్రమంలో బిఎల్‌ఓలతో పాటు బిజెపి నాయకులు హంసరాజ్, కన్నాభిరామ్, రవీందర్, అశ్విత, కళావతి, ప్రమీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కేసుల్లో నిందితులకు నాన్ బెయిలబుల్ వారెంట్లు

మల్హర్, జూలై 20 ప్రజాకలం ప్రతినిధి...

కోయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు పాత కేసుల్లో పరారీలో ఉన్న పలువురు నిందితులకు కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు పరిధిలో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయని కొయ్యూరు ఎస్ఐ ఎం మహేందర్ కుమార్ తెలిపారు. వారెంట్లు జారీ అయిన వారి వివరాల ప్రకారం 1997 కేసు నిందితులు క్రైమ్ నంబర్: 28/1997) చంద్రగిరి సారంగపాణి ్న సంతోష్ (A2) గిరి రవీందర్ ఏ జనార్ధన్ (A3) వేల్పుల రాజేష్ కుమార్ ఏ తిరుపతి (A4)మండల రాజేష్ కుమార్ ఏ మధు (A6)సిద్ది జయక్క ఏ రాధాక్క (A10)కోడిముంజ లక్ష్మి ఏ నర్సక్క (A17) అలాగే 1998 కేసు నిందితులు (క్రైమ్ నంబర్: 57/1998): వేల్పుల రాజేష్ కుమార్, తండ్రి: కొమురయ్య ఖమ్మంపల్లి, (ూ3)మండల రాజేశం ఏ మధు, తండ్రి: దోనమల్లు (అడవి శ్రీరాంపూర్) (A4)కుకనవేని శంకర్మ, భర్త: బుచ్చయ్య (రుద్రారం) (A6)లోకే సారమ్మ ఏ సుజాత, భర్త: మల్లయ్య (రుద్రారం) (A7)ఈ నిందితుల ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా వెంటనే కోయ్యూరు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం కోసం 8712658118 ఫోన్ నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

